# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | బుధవారం | 12-02-2025 | ఎడిటర్: కాముళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 360 | పేజీలు: 4 | వెల: రూ.1/-


### గూగుల్ కొత్త ఫీచర్...

టెక్ దిగ్గజం గూగుల్ యూజర్లకు కొత్త ఫీచర్ అందించనుంది. ఆండ్రాయిడ్ ఫోన్ ఉన్నవారికి గూగుల్ మెసేజెస్ యాప్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇప్పుడు గూగుల్ తీసుకువస్తున్న ఫీచర్ ఏంటంటే... గూగుల్ మెసేజెస్ నుంచి నేరుగా వాట్సాప్ వీడియో కాల్ చేసుకోవచ్చు. గూగుల్ మెసేజెస్ యాప్ లో చాటింగ్ చేస్తున్నప్పుడు స్క్రీన్ పైభాగంలో కుడివైపున వీడియో కాల్ ఐకాన్ కనిపిస్తుందికనెక్ట్ అవుతుంది.

### ఒకేసారి మూడు కొత్త అడ్వెంచర్ బైక్

యువతను ఆకట్టుకునే స్పోర్టీ లుక్, వేగం, ట్రెండీ డిజైన్‌తో కూడిన బైక్‌లకు కేటీఎమ్ ప్రసిద్ధి చెందింది. కేటీఎమ్ అనేది ఆస్ట్రియాకు చెందిన ద్విచక్రవాహన తయారీ సంస్థ. ఈ సంస్థ భారత్ లో బజాజ్ సంస్థతో కలిసి నూతన తరం బైకులను తీసుకువస్తోంది. తాజాగా, కేటీఎమ్ ఒకేసారి మూడు కొత్త అడ్వెంచర్ బైకులు విడుదల చేసింది. 250 అడ్వెంచర్, 390 అడ్వెంచర్, 390

- పువ్వాడ అజయ్ నివాసంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న కేటీఆర్
- ముగ్గురు మంత్రులు కలిసి ఖమ్మం జిల్లాలో ఏకగ్రీవానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపణ
- బీఆర్ఎస్ ఓడిపోయినప్పటికీ నిత్యం ప్రజల్లోనే ఉంటోందన్న కేటీఆర్
- ప్రజా సమస్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పోరాటం చేస్తాం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



ఏడాది కాలంగా కేసులు పెట్టి వేధిస్తున్నారు

## జైల్లో పెడతామని బెదిరిస్తున్నా
# రేవంత్ రెడ్డితో పోరాటం చేస్తున్నాం

**హైదరాబాద్,ఫిబ్రవరి11,(నిజం చెపుతాం) ఏడాది కాలంగా కేసులు పెట్టి వేధిస్తున్నా, విచారణల పేరిట పిలిచి జైల్లో పెడతామని బెదిరిస్తున్నా ప్రజా సమస్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పోరాటం చేస్తున్నామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ప్రజా వ్యతిరేక పాలనపై ఇక ముందు కూడా కొట్లాడతామన్నారు. హైదరాబాద్‌లోని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ నివాసంలో జరిగిన ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో కేటీఆర్ పాల్గొన్నారు.**

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలీసులను అడ్డం పెట్టుకొని ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకగ్రీవానికి కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. వారి కుట్రల్ని బీఆర్ఎస్ కార్యకర్తలు అడ్డుకుంటారని అన్నారు. ఖమ్మం జిల్లాలో 2014 తర్వాత బీఆర్ఎస్ ఎంతో అభివృద్ధి చేసిందన్నారు. పువ్వాడ అజయ్ వంటి నాయకులు ఓడిపోవడం బాధాకరమన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు అరచేతిలో స్వర్గం చూపించి అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. ఖమ్మం జిల్లాలో ప్రత్యేక రాజకీయ సమీకరణాల కారణంగా పార్టీ ఓడిపోయిందని ఆయన అన్నారు. బీఆర్ఎస్ ఓడిపోయినప్పటికీ నిత్యం ప్రజల్లోనే ఉంటోందన్నారు. ఖమ్మంలో ఇటీవల వరదలు వస్తే అందరికీ పువ్వాడ అజయ్ గుర్తుకువచ్చాడన్నారు. వరదల సమయంలో జిల్లా మంత్రుల వల్ల పైసా ఉపయోగం కనిపించలేదని విమర్శించారు.కేసీఆర్ ముఖ్యమంత్రిగా లేకపోవడంతో ఎంతో నష్టపోయామనే అభిప్రాయంతో తెలంగాణ ప్రజలు ఉన్నారని ఆయన అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. త్వరలో తాను ఖమ్మంలో పర్యటిస్తానని కేటీఆర్ అన్నారు.



## మధ్యప్రదేశ్ రోడ్డు ప్రమాదంలో
# హైదరాబాద్ వాసుల మృతి...

- మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన ముఖ్యమంత్రి
- అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశం
- జబల్‌పూర్ కలెక్టర్, ఎస్పీలకు ఫోన్ చేసిన బండి సంజయ్

2

## జేపీ నడ్డాను కలిసిన ఢిల్లీ బీజేపీ ఎమ్మెల్యేలు

- అసెంబ్లీ ఎన్నికల్లో 48 సీట్లతో బీజేపీ ఘన విజయం
- ముఖ్యమంత్రి రేసులో పలువురి పేర్లు
- నడ్డాను మర్యాదపూర్వకంగానే కలిశామన్న ఎమ్మెల్యేలు

2



## రేవంత్ రెడ్డి ఎమ్మార్పీఎస్‌కు అండగా నిలిచారు

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మంద కృష్ణ మాదిగ భేటీ
- రాజకీయ ప్రయోజనాలకు అతీతంగా మేలు చేస్తానని సీఎం చెప్పారన్న మంద కృష్ణ
- ఎస్సీ వర్గీకరణ కోసం మూడు దశాబ్దాలుగా పోరాటం కొనసాగుతోందని వ్యాఖ్య



హైదరాబాద్,ఫిబ్రవరి11,(నిజం చెపుతాం) తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివిధ సందర్భాల్లో ఎమ్మార్పీఎస్‌కు అండగా నిలిచారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ అన్నారు. ముఖ్యమంత్రికి ఒక సోదరుడిగా తానూ అండగా ఉంటానన్నారు. రాజకీయ ప్రయోజనాలకు అతీతంగా మేలు చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని ఆయన అన్నారు. ఎస్సీ వర్గీకరణలో ముఖ్యమంత్రి భాగస్వామ్యమయ్యారన్నారు. సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన వెంటనే వర్గీకరణకు అనుకూలంగా తీర్మానం చేశారన్నారు. మంగళవారం నాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఆయన సమావేశమయ్యారు. ఈ సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కె. కేశవరావు, వేం నరేందర్ రెడ్డి, సంపత్ కుమార్, మాదిగ ఉపకులాల ప్రతినిధులు పాల్గొన్నారు. జస్టిస్ షమీమ్ అక్తర్ నివేదిక సిఫార్సులపై, ఎస్సీ వర్గీకరణ, రిజర్వేషన్ల అంశంపై చర్చించారు.అనంతరం మంద కృష్ణ మాదిగ మీడియాతో మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణ కోసం మూడు దశాబ్దాలుగా తమ పోరాటం కొనసాగుతోందన్నారు. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా అసెంబ్లీలో తీర్మానం చేసినందుకు రేవంత్ రెడ్డి, ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



## పార్టీ మారిన ఎమ్మెల్యేలకు ప్రజలే బుద్ధి చెబుతారు

- పార్టీ మారిన ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు రావడం ఖాయమన్న కేసీఆర్
- స్టేషన్ ఘనపూర్‌లో కేటీఆర్ ఓటమి ఖాయమని జోస్యం
- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

2

## బీజేపీలో చేరిన ఇద్దరు కాంగ్రెస్ నేతలు



- బీజేపీలో చేరిన మహబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థి సభావత్ విజయ
- సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు సభావత్ శ్రీనివాస్ నాయక్ కూడా బీజేపీలో చేరిక
- వారిని బీజేపీలోకి ఆహ్వానించిన ఎంపీ డీకే అరుణ

2

## శివరాత్రి పండుగ నేపథ్యంలో అధికారులతో కొండా సురేఖ సమీక్ష

- సచివాలయంలో దేవాదాయ శాఖ అధికారులతో సమీక్ష
- భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు ఆదేశం
- వేములవాడతో పాటు అన్ని దేవస్థానాల్లో అన్ని ఏర్పాట్లు చేయాలన్న మంత్రి

2



## కిటకిటలాడుతున్న మీసేవ కేంద్రాలు

- ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను పరిశీలిస్తున్నట్లు అధికారుల వెల్లడి
- మీసేవ కేంద్రాల్లో కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులను స్వీకరించాలని అధికారుల ఆదేశాలు
- పౌరసరఫరాల శాఖ వర్గాలు



2

# ఈ ఎన్నికలు అత్యంత ప్రతిష్ఠాత్మకం...

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

- పట్టభద్రుల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై దిశా నిర్దేశం
- స్థానిక సంస్థల ఎన్నికలకు ఎమ్మెల్సీ ఎన్నికలు రిహార్సల్స్ అన్న మంత్రి
- ఏడాది కాలంలో ఎన్నో కార్యక్రమాలు చేపట్టామన్న మంత్రి

**హైదరాబాద్,ఫిబ్రవరి11,(నిజం చెపుతాం) స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి కరీంనగర్-నిజామాబాద్-ఆదిలాబాద్-మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు దోహదపడతాయని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి అత్యంత ప్రతిష్ఠాత్మకమన్నారు. మంగళవారం బంజారాహిల్స్‌లోని తన నివాసంలో పార్టీ శ్రేణులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.**

పట్టభద్రుల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై ప్రజాప్రతినిధులకు దిశానిర్దేశం చేశారు.క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ శ్రేణులను అప్రమత్తం చేసి పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపునకు రూట్ మ్యాప్ రూపొందించుకోవాలని నేతలకు సూచించారు. రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు ఈ ఎమ్మెల్సీ ఎన్నికలు రిహార్సల్స్ అవుతాయన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతి ఓటు కీలకమే అన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీ యంత్రాంగాన్ని భాగస్వామ్యం చేయగలిగితే గెలుపు సులువవుతుందని ఆయన అన్నారు.ప్రభుత్వం ఈ ఏడాదిలో సాధించిన విజయాలను స్థానిక సంస్థల ఎన్నికల నాటికి విరివిగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. పదేళ్ల సుదీర్ఘ విరామం అనంతరం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, ఏడాది కాలంలో ఎన్నో పనులు చేసిందన్నారు. ఉపాధ్యాయ సహా పలు నియామకాలు చేపట్టినట్లు చెప్పారు.



# మధ్యప్రదేశ్ రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్ వాసుల మృతి...

**మొదటిపేజీ తరువాయి..**
మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎనిమిది మంది హైదరాబాద్ వాసులు మృతి చెందడంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వెంటనే అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని, గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

**జబల్‌పూర్ కలెక్టర్‌కు బండి సంజయ్ ఫోన్...**
కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ జబల్‌పూర్ కలెక్టర్‌కు ఫోన్ చేశారు. మృతులంతా హైదరాబాద్‌లోని నాచారంకు చెందిన వారని తెలియడంతో ఆయన జబల్‌పూర్ కలెక్టర్, ఎస్పీలకు ఫోన్ చేసి మాట్లాడారు. ప్రమాదం జరిగిన తీరుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు అన్ని విధాలుగా సహాయం చేయాలని కోరారు. మృతదేహాలకు వెంటనే పంచనామా చేసి, త్వరగా స్వస్థలాలకు త్వరగా పంపేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**ఎనిమిదికి చేరిన మృతుల సంఖ్య...**
మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్‌కు చెందిన ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయారు. వీరు ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ కుంభమేళాకు వెళ్లి తిరిగి వస్తుండగా ఈ దుర్ఘటన జరిగింది. వారు ప్రయాణిస్తున్న మినీ బస్సును ఒక లారీ ఢీకొనడంతో ఈ ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో ఏడుగురు అక్కడికక్కడే మృతి చెందగా, మరొకరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. మృతులంతా హైదరాబాద్‌లోని నాచారం ప్రాంతానికి చెందిన వారిని అధికారులు తెలిపారు. జబల్‌పూర్‌లోని సిహోరా సమీపంలో ఈరోజు ఉదయం ఎనిమిదిన్నర గంటల ప్రాంతంలో సిమెంట్ లోడుతో వెళుతున్న లారీ జాతీయ రహదారిపై రాంగ్ రూట్లో రావడంతో ఈ విషాదం చోటు చేసుకుంది. ప్రమాదం జరిగిన సమయంలో మినీ బస్సులో 14 మంది ఉన్నారు. బస్సులో ఉన్న మిగతా వారిని స్థానికులు ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని సిహోరా ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గురైన మినీ బస్సు రిజిస్ట్రేషన్ 'ఏపీ' అని ఉండటంతో తొలుత వీరు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారని భావించారు. అయితే, మృతదేహాల వద్ద లభ్యమైన ఆధారాల ద్వారా మృతులను తెలంగాణలోని నాచారం వాసులుగా గుర్తించినట్లు పోలీసులు వెల్లడించారు.

## జేపీ నడ్డాను కలిసిన ఢిల్లీ బీజేపీ ఎమ్మెల్యేలు

**మొదటిపేజీ తరువాయి.**
ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన బీజేపీ ఎమ్మెల్యేలు పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాను కలిశారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 48, ఆమ్ ఆద్మీ పార్టీ 22 సీట్లు గెలుచుకున్నాయి. బీజేపీ ఘన విజయం నేపథ్యంలో ముఖ్యమంత్రిగా ఎవరిని ఎంపిక చేస్తారనే చర్చ సాగుతోంది. ముఖ్యమంత్రిగా బీజేపీలో పలువురి పేర్లు వినిపిస్తున్నాయి. ముఖ్యమంత్రి అభ్యర్థిత్వంపై బీజేపీ అగ్రనాయకత్వం కసరత్తు చేస్తున్న సమయంలో గెలిచిన ఎమ్మెల్యేలు నడ్డాను కలవడం ప్రాధాన్యతను సంతరించుకుంది. నడ్డాతో భేటీ అనంతరం ఎమ్మెల్యేలు మాట్లాడుతూ, మర్యాదపూర్వకంగానే పార్టీ జాతీయ అధ్యక్షుడిని కలిసినట్లు చెప్పారు. ఈ భేటీలో శాసనసభాపక్ష సమావేశం గురించి గానీ, ముఖ్యమంత్రి ఎంపిక అంశంపై గానీ చర్చ జరగలేదని తెలిపారు. కాగా, ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రస్తుతం ఫ్రాన్స్, అమెరికా పర్యటనలో ఉన్నారు. ఈ నెల 13వ తేదీన ఆయన అమెరికా పర్యటన ముగించుకొని భారత్ వస్తారు. ఆయన భారత్ తిరిగి వచ్చాక బీజేపీ శాసనసభాపక్షం సమావేశమై ముఖ్యమంత్రిని ఎన్నుకునే అవకాసం ఉందని భావిస్తున్నారు.

## ఆ నియోజకవర్గాల్లో ఉపఎన్నికలు రావడం ఖాయం: కేసీఆర్

గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుండి గెలిచి అధికార కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు రావడం ఖాయమని జోస్యం చెప్పారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి చెందిన కీర్తి వెంకటేశ్వర్లు, మల్కిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి తదితరులు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ, పార్టీ మారిన ఎమ్మెల్యేలకు ప్రజలే బుద్ధి చెబుతారని ఆయన అన్నారు. ఉప ఎన్నికలు వస్తే స్టేషన్ ఘనపూర్‌లో కడియం శ్రీహరి ఓటమి ఖాయమన్నారు. ఈసారి రాజయ్య విజయం సాధిస్తారని కేసీఆర్ అన్నారు. స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే రాజయ్య కూడా కేసీఆర్‌ను కలిశారు.

## శివరాత్రి పండుగ నేపథ్యంలో అధికారులతో కొండా సురేఖ సమీక్ష

**మొదటిపేజీ తరువాయి.**
మహాశివరాత్రి పండుగ నేపథ్యంలో తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సచివాలయంలో ఆ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. శివరాత్రి పండుగ సందర్భంగా రాష్ట్రంలోని అన్ని శైవ క్షేత్రాల్లో పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. తెలంగాణ వ్యాప్తంగా ఫిబ్రవరి 25 నుండి 27వ తేదీ వరకు మూడు రోజుల పాటు మహా శివరాత్రి వేడుకలు జరగనున్నాయని ఆమె అన్నారు. వేములవాడ, కాళేశ్వరం, కీసర, ఏడుపాయలు, రామప్ప, మేళ్ల చెరువు, పానగల్లు, పాలకుర్తి, వెయ్యిస్తంభాల గుడి, మెట్టుగుట్ట దేవాలయం, కాశీబుగ్గ శివాలయం, భద్రకాళి గుడి తదితర దేవస్థానాల్లో భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుందని, ఆయా దేవస్థానాల్లో అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆమె అన్నారు.

## రేషన్ కార్డు కోసం ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకుంటే మీసేవలో అవసరం లేదు: పౌరసరఫరాల శాఖ వర్గాలు

రేషన్ కార్డుల కోసం ప్రజాపాలన లేదా ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్న వారు మళ్లీ ఇప్పుడు దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని పౌరసరఫరాల శాఖ వర్గాలు చెబుతున్నాయి. ప్రజాపాలన కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను పరిశీలిస్తున్నామని, కాబట్టి మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని ఇదివరకు కూడా తెలిపారు.

**మీసేవ కేంద్రాలు కిటకిట...**
రాష్ట్ర ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకునే వెసులుబాటును కల్పించడంతో మీసేవ కేంద్రాలు కిటకిటలాడుతున్నాయి. కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులు స్వీకరించాలని మీసేవ అధికారులను పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారులు ఆదేశించడంతో సోమవారం సాయంత్రం నుండి స్వీకరిస్తున్నారు. పలు మీసేవ కేంద్రాల్లో ఉదయం నుండే వరుస కట్టారు. సోమవారం రాత్రి నుండి ఈ వెబ్ సైట్ అందుబాటులోకి వచ్చినట్లు నిర్వాహకులు వెల్లడించారు.

## బీజేపీలో చేరిన ఇద్దరు కాంగ్రెస్ నేతలు

స్థానిక ఎన్నికల వేళ తెలంగాణలో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. మాజీ ఎంపీ సీతారాం నాయక్, బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు డా. కల్యాణ్ నాయక్ నేతృత్వంలో తాజాగా ఇద్దరు కాంగ్రెస్ నాయకులు బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ డీకే అరుణ ఢిల్లీలోని తన నివాసంలో పార్టీ కండువా కప్పి బీజేపీలోకి ఆహ్వానించారు. బీజేపీలో చేరిన వారిలో సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు సభావత్ శ్రీనివాస్ నాయక్, మహబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థి సభావత్ విజయ ఉన్నారు. కష్టపడి పనిచేస్తే తప్పక గుర్తింపు ఉంటుందని ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ అన్నారు. కేంద్రంలో నరేంద్ర మోదీ సర్కార్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాలకు ఆకర్షితులై కమలం పార్టీలో చేరడం ఆనందంగా ఉందన్నారు. ఇక రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని అరుణ మండిపడ్డారు. మహిళలకు ఉచిత బస్సు పథకం తప్పితే, కాంగ్రెస్ ఇచ్చిన ఏ హామీ కూడా సరిగా అమలు కావడం లేదని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ఇటీవల చేపట్టిన కులగణన తప్పులతడకగా ఉందని విమర్శించారు. బీసీ జనాభాను తక్కువ చేసి చూపించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనతో రాష్ట్ర ప్రజలు విసిగిపోయారని, ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని అరుణ జోస్యం చెప్పారు.

## అజ్రత్ గాలి షాహిద్ దర్గా ఉర్సు ఉత్సవాలకు మునగాల రమణారెడ్డికి ఆహ్వానం

సంస్థాన్ నారాయణపురం,ఫిబ్రవరి 11,(నిజం చెపుతాం): సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని రాచకొండ అజ్రత్ గాలి షాహిద్ దర్గా అర్సు ఉత్సవాలు ఈనెల 24వ తేదీ గంధము నుండి వారం రోజుల వరకు నిర్వహిస్తారు. ఈ ఉర్సు ఉత్సవాలకు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మునగాల రమణారెడ్డికి ఆహ్వానం అందించారు. ఈ సందర్భంగా ఆయన ఉర్సు ఉత్సవాలకు 15,000 వేల రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇలియాస్ ఖాన్,ఇమ్రాన్ ఖాన్,ముత్యాల విజయ్ కుమార్,సుదర్శన్,గునిగంటి రాజు,యశ్వంత్ యాదవ్,తదితరులు, పాల్గొన్నారు.



## వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ను కలిసిన ఎస్సి సెల్ మండల అధ్యక్షులు దుబ్బాక నవీన్

సంస్థాన్ నారాయణపురం,ఫిబ్రవరి11,(నిజం చెపుతాం): తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ్మ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన సంస్థాన్ నారాయణపురం మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దుబ్బాక నవీన్. అసెంబ్లీ సమావేశంలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదించినందుకు ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు,తదితరులు,పాల్గొన్నారు.



## చౌటుప్పల్ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో "పండిత్ దీన్ దాయాల్ ఉపాధ్యాయ"వర్ధంతి కార్యక్రమం

చౌటుప్పల్,ఫిబ్రవరి 11(నిజం చెపుతాం): భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలో మంగళవారం రాష్ట్రీయ స్వయంసేవక్ మాజీ అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ హైందవ రాష్ట్రం సిద్ధాంతకర్త "పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ"వర్ధంతి సందర్భంగా చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలో ఆ మహనీయునికి ఘన నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ పట్టణ అధ్యక్షురాలు కడారి కల్పన-ఐలయ్య యాదవ్ మహనీయుని సేవలను గుర్తు చేస్తూ భారతీయ జన సంగ్ కు సిద్ధాంతాలు లేవన్న వారి నోర్లు మూయించడానికి ఏకాత్మత,మానవత వాదం అనే సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రూరల్ అధ్యక్షులు కైరం కొండ అశోక్ నేత,అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్,జిల్లా ఉపాధ్యక్షులు రమణగోని శంకరయ్య,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి,బత్తుల జంగయ్య గౌడ్,మాజీ కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు,రిక్కల సుధాకర్ రెడ్డి,దాసోజు భిక్షమాచారి,ఉబ్బు బిక్షపతి,కట్ట కృష్ణ,ఉప్పు ఆంజనేయులు,దిండు భాస్కర్,వనం ధనంజయ,కడవేరు పాండు,పబ్బు వంశీ,లగ్గోని పాండు,శ్రీధర్, ధనంజయ,సుదర్శన్, శ్రీశైలం మరియు సీనియర్ నాయకులు,కార్యకర్తలు, మిత్రులు పాల్గొన్నారు.



## న్యాయవ్యవస్థలో సామాజిక న్యాయంకై ఉద్యమిస్తాం...-



**- లాయర్స్ ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ నర్రి స్వామి కురుమ**

చౌటుప్పల్,ఫిబ్రవరి 11(నిజం చెపుతాం): మునుగోడు నియోజకవర్గంలోని చౌటుప్పల్ కోర్టు ఆవరణలో లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నర్రి స్వామి కురుమ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఉడుగు శ్రీనివాస్ గౌడ్ మరియు ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులతో కలిసి లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ క్యాలెండర్ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు,లాయర్స్ ఫోరంపర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, చౌటుప్పల్ కోర్ట్ బార్ అసోసియేషన్ లైబ్రరీ కార్యదర్శి,హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి కురుమ మాట్లాడుతూ.. న్యాయవ్యవస్థలో సామాజిక న్యాయాన్ని పాటించాలని తెలియజేశారు. న్యాయ వ్యవస్థలో సామాజిక న్యాయం కోసం లాయర్స్ ఫోరం పర్స్ సోషల్ జస్టిస్ తరఫున నిరంతరం కృషి చేస్తామన్నారు. జూనియర్ న్యాయవాదులకు 5వేల గౌరవవేతనం ఇస్తామన్న హామీని ఈ ప్రభుత్వం నిలబెట్టుకోవాలని తెలియజేశారు. చౌటుప్పల్ కోర్టులోని కోర్టు సిబ్బందికి,కోర్టుకు వచ్చిన సభ్యులందరికీ క్యాలెండర్లు అందజేయడం చాలా సంతోషకరం అన్నారు. చౌటుప్పల్ కోర్ట్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ న్యాయవాదుల్లో సామాజిక న్యాయం కోసం లాయర్స్ ఫోరం ద్వారా పోరాటం కోసం నర్రి స్వామి ఆధ్వర్యంలో క్యాలెండర్ ను రూపొందించి అన్ని కోర్టులలో ఆవిష్కరించడం శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రాపోలు వేణు,వైస్ ప్రెసిడెంట్ తాడూరి పరమేష్ గౌడ్, సెక్రటరీ జిల్లా రమేష్, సీనియర్ స్పోర్ట్స్ సెక్రటరీ మక్తల్ నరసింహ, న్యాయవాదులు ఎస్.ఆర్ బిక్షపతి,బాల్యం వెంకటాచలం, నరసింహారెడ్డి గంగాదేవి రవీందర్, పరమేష్,జంగయ్య, శ్రీశైలం,అనేకమంది న్యాయవాదులు కోర్టు మరియు వచ్చినటువంటి క్లైంట్లు ఏర్పుల గాలయ్య,పంతంగి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ 2025 పై విశ్లేషణాత్మక ఉపన్యాసం




ఆలేరు ఫిబ్రవరి 11 (నిజం చెవుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల లోని అర్థశాస్త్రం విభాగం అధిపతి డాక్టర్ బి.రవీందర్ ఆధ్వర్యంలో 2025-26 వార్షిక సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ పై విస్తృతోపన్యాసము నిర్వహించబడినది. ఈ సమావేశంలో కళాశాల ప్రధానాచార్యులు ప్రొఫెసర్ జే.రాజారామ్ ప్రారంభోపన్యాసంలో దేశ ఆర్థిక వ్యవస్థ నిర్మాణంలో బడ్జెట్ ఎంతో ప్రాధాన్యత కలిగిన అంశం అని పేర్కొన్నారు. ఈ సమావేశానికి డాక్టర్ పి.పున్నయ్య అర్థశాస్త్ర సహాయ ఆచార్యులు,తెలంగాణ యూనివర్సిటీ,నిజామాబాద్ "భారతదేశ ఆర్థిక వ్యవస్థ పై కేంద్ర వార్షిక బడ్జెట్ (2025-26) ప్రభావం" అనే అంశంపై విశ్లేషణాత్మక ఉపన్యాసం ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్య రంగాలైన విద్య, వైద్య రంగాలపై తక్కువ కేటాయింపులు జరిపారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశానికి కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## బొందుగుల నర్సింహారెడ్డి కి ఘన నివాళి



రాజపేట,ఫిబ్రవరి11(నిజంచెపుతాం) మాజీ జిల్లా పరిషత్ చైర్మన్, దివంగత బొందుగుల నర్సింహారెడ్డి వర్ధంతి సందర్భంగా రాజపేట మండలం బొందుగుల గ్రామంలో మంగళవారం వారి కుటుంబ సభ్యులు,మాజీ ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు.

## మహా స్నానం పాపహరణం



**- పుణ్యస్నానాలు ఆచరిస్తే పాపాలు తొలిగిపోతాయిలి -**
**- పాలకూర్ల జంగయ్య గౌడ్ గురు స్వామి**

చౌటుప్పల్,ఫిబ్రవరి 11(నిజం చెబుతాం): ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ప్రయాగరాజ్ మహా కుంభమేళలో పుణ్యస్నాలు ఆచరిస్తే భక్తుల పాపాలు తొలిగిపోతాయని ప్రగాఢ విశ్వాసం అని చౌటుప్పల్ మండల పరిధిలోని పంతంగి గ్రామ శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానం కమిటీ అధ్యక్షులు పాలకూర్ల జంగయ్య గౌడ్ గురు స్వామి తెలిపారు. పాలకూర్ల జంగయ్య గౌడ్ గురుస్వామి ఆధ్వర్యంలో చౌటుప్పల్ మండలానికి చెందిన గజ్జల శ్రీనివాస్ గుప్త గురుస్వామి,బాతరాజు వెంకటేష్,పాలకూర్ల గిరి,లందగిరి భీమయ్యలు మహా కుంభమేళ లో పుణ్యస్నానాలను ఫిబ్రవరి 11వ తేదీన ఆచరించారు. మహా కుంభమేళా వెళ్లే భక్తులకు సుమారు ఒకటి నుంచి రెండు కిలోమీటర్ల మేరకు రద్దీ ఉన్నట్లు ఎలాంటి అపోహలు భక్తులు నమ్మకూడదని ఈ సందర్భంగా వారు తెలిపారు.

## నెర్రెలు బారుతున్న పొలాలు



### -బోరు బావుల్లో అడుగంటిన భూగర్భ జలాలు
### -అప్పుల పాలవుతున్న రైతులు

రాజపేట,ఫిబ్రవరి11(నిజం చెపుతాం)రాజపేట మండలంలో నీళ్లు లేక వరిచేలు ఎండిపోతున్నాయి. పంటలకు పెట్టిన వేల రూపాయల పెట్టుబడులు కళ్ళముందే ఆవిరవుతుంటే రైతు కన్నీటి పర్వతం అవుతున్నాడు. చెరువుల్లో నీరు లేకపోవడంతో భూగర్భ జలాలు అడుగంటిపోయి. బోర్లు బావులు ఎండిపోయాయి పంట చేతికొచ్చే అవకాశం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాజపేట మండలంలో సుమారు 14 వేల ఎకరాలకు పైగా వరిసాగు చేశారు.వరి చేను పోట్టదశకు సమీపిస్తున్న తరుణంలో భూగర్భ జలాలు క్రమేపి తగ్గిపోయి. మండలంలోని రాజపేట, పాముకుంట, సింగారం,జాల,కుర్రారం, నెమిల,దూది వెంకటాపురం, నరసాపురం గ్రామాల్లో రైతులు బోర్లు, బావుల కింద కొద్దో గొప్ప వరి సాగు చేశారు, రాజపేట మండలానికి కాలేశ్వరం 15వ ప్యాకేజీ ద్వారా సాగునీరు ఇచ్చి గొలుసు కట్టు చెరువులు నింపుతామని గతంలో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హామీ ఇచ్చారు. దీంతో రైతులు నీరు విడుదల చేయలేక పోతారా, పంట చేతికి రాకుండా పోతుందా అన్న ఆశతో సాగు చేసిన రైతులు ఇప్పుడు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.



### కాలేశ్వరం జలాల ద్వారా సాగునీరు అందించాలి...

నేను 3 ఎకరాలు వరి సాగు చేశాను. భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో బోరు వట్టిపోయి పొలంపారడం లేదు. పోలమంత నెర్రెలు వారిపోయింది. ప్రభుత్వం నుంచి పంట పెట్టుబడి డబ్బులు అందకపోవడంతో అప్పులు చేసి వరి సాగు చేసిన ఇప్పుడు నీళ్లు లేక పంట ఎండిపోతోంది అప్పులపాలు కాక తప్పదు.

**- గొల్లపల్లి శ్రీనివాస్, రైతు, గ్రామం మండలం రాజపేట**

# ఆలేరు లో సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ నూతన కార్యాలయ నిర్మాణానికి సన్నాహాలు




ఆలేరు ఫిబ్రవరి 11 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు లో సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ కార్యాలయం నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నామని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్ తెలిపారు.ఫిబ్రవరి 11న ఆలేరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం మూల మలుపు వద్ద సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ కార్యాలయం నిర్మాణ స్థలంలో కార్యాలయాన్ని చూచించే బోర్డు ను,కార్యాలయ స్థలం మొత్తం సరేవండ్ లో కనీలు నాటడం జరిగింది.ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ కి ఆలేరు రైల్వే గేట్ లో ప్రస్తుతం ఉన్న పార్టీ కార్యాలయం శిధిలావస్థకు చేరినందున, ఆలేరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం మూలమలుపు వద్ద పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయాన్ని నిర్మిస్తున్నామని,ఈ కార్యాలయ నిర్మాణానికి అన్ని వర్గాల ప్రజలు,వ్యాపారులు,శ్రేయోభిలాశులు అందరు అన్ని విధాల సహాయం అందించాలని జనార్ధన్ కోరారు.ప్రజా సమస్యల పరిష్కారం,ఉద్యమ అవసరాల కోసం పార్టీ కార్యాలయం అనేది ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.ప్రజలు తమ సమస్యలను చెప్పుకోవడానికి పార్టీ కార్యాలయానికి రావడం,తమ సమస్యలను చెప్పుకోవడం,పార్టీ నాయకత్వం,కార్యకర్తలు ప్రజలను ప్రత్యక్షంగా కలిసి సమస్యలను తెలుసుకోవడం వాటి పరిష్కారం కోసం కృషి చేయడానికి,పోరాట పథం లో సాగిపోయేల ఈ కార్యాలయం వేదికగా ఉంటుందని జనార్ధన్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర అద్యక్షులు మామిడాల బిక్ష పతి,సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్,ఏఐకేఎంఎస్ జిల్లా గౌరవాధ్యక్షులు మామిడాల సోమయ్య,జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కల్లేపు అడవయ్య,బేజాడి కుమార్,జిల్లా నాయకులు బర్మ బాబు,ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి పద్మ సుదర్శన్,గడ్డం నాగరాజు,టంగుటూరు మాజీ సర్పంచ్ కట్టా సమరసింహారెడ్డి,పీవైఎల్ జిల్లా అధ్యక్షులు మారు జోడు సిద్దేశ్వర్,ప్రజా సంఘాల జిల్లా నాయకులు వగ్గు మల్లయ్య,మాలోత్ మోతీలాల్,మల్లేష్,వంగాల నర్సింహారెడ్డి,చిర బోయిన కొమురయ్య,తలారి వెంకటేష్,బూష శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెల కాపరి తొట్టె మల్లయ్య కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలి

### - గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు





మోటకొండూరు: ఫిబ్రవరి 11(నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల పరిధిలోని అమ్మనబోలు గ్రామానికి చెందిన తొట్టె మల్లయ్య,గొర్రెల మందపై సోవారం రాత్రివీధికుక్కలు దాడి చేయగా 9 గొర్రెలు చనిపోయినవి. మరికొన్ని గొర్రెలకు తీవ్ర గాయలైనవి.లక్ష రూపాయల ఆర్థిక నష్టం జరిగింది. చనిపోయిన గొర్రెలకు పదివేల రూపాయల చొప్పున నష్టపరిహారం ఇచ్చి గొర్రెల కాపరి తొట్టె మల్లయ్య కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని గొర్రెల మేకల పెంపకందారుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ...వీధికుక్కలు గొర్రెల మందలపై దాడి చేసి 9 గొర్రెలను చంపివేశాయని కొన్ని గొర్రెలను గాయపరిచాయని తెలిపారు.చనిపోయిన జీవాలను గ్రామ పంచాయతీ,పశుసంవర్ధకశాఖ అధికారులు రికార్డుల్లో నమోదు చేయాలని,గాయపడిన జీవాలకు పశు సంవర్ధక శాఖ అధికారులు వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు.జిల్లా కలెక్టర్ తనకున్న ప్రత్యేక అధికారాలను ఉపయోగించి చనిపోయిన ఒక్కొక్క గొర్రెకు పదివేల రూపాయల నష్టపరిహారం ఇచ్చి గొర్రెల కాపరులను ఆదుకోవాలని,జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో గొర్రెల షెడ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. స్థానిక సంస్థల పాలకవర్గం,అధికారులు వీధి కుక్కల నుండి జీవాలు,పశువులను కాపాడుటకు తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.గత ప్రభుత్వం 50 శాతం సబ్సిడీతో ప్రవేశపెట్టిన గొర్రెల భీమా పథకం అమలు కావడం లేదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర గొర్రెల భీమా పథకాన్ని అమలు చేసేందుకు ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. రెండవ విడత గొర్రెల పంపిణీ వేగవంతం చేయాలని,50 సంవత్సరాలున్న గొర్లకాపరులు అందరికీ ఆసరా పింఛన్లు ఇవ్వాలని,ప్రమాదవశాత్తు చనిపోయిన గొర్రెల కాపరులకు పది లక్షల రూపాయల చొప్పున ఎక్స్ యగ్రేషియా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# రాష్ట్ర ప్రయోజనాలకు వ్యతిరేకంగా కేంద్ర బడ్జెట్

### - కేంద్ర బడ్జెట్ శ్రామిక,అణగారిన వర్గాలకు వ్యతిరేకం
### - కేంద్ర బడ్జెట్‌ను సీపీఐ(ఎం) తీవ్రంగా వ్యతిరేకిస్తుంది
### - సీపీఐ(ఎం)రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, కేంద్రకమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు






చౌటుప్పల్,ఫిబ్రవరి 11(నిజం చెపుతాం): సిపిఐ(ఎం)రాష్ట్ర కార్యదర్శిగా నూతనంగా ఎన్నికైన జాన్ వెస్లీ మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రానికి వచ్చారు.ఆ పార్టీ రాష్ట్ర,జిల్లా, మండల,మున్సిపల్ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. జాతీయ రహదారిపై సిపిఐ(ఎం)జండాలు చేతబూని సిపిఐ(ఎం) సిద్ధాంతం నినాదాలు చేస్తూ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో సిపిఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములుతో కలిసి మంగళవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడారు.రాష్ట్ర ప్రయోజనాలకు వ్యతిరేకంగా కేంద్ర బడ్జెట్ శ్రామిక, అణగారిన వర్గాలకు వ్యతిరేకంగా ఉందని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి విమర్శించారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను సీపీఐ(ఎం)తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. బడ్జెట్‌ను పూర్తిగా సవరించి తగినటువంటి పద్ధతుల్లో నిధులు కేటాయింపులు చేసేటట్టుగా పార్లమెంట్‌లో సవరణ జరపాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తుందన్నారు.50 లక్షల65వేల కోట్ల రూపాయల బడ్జెట్‌ను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. ఇందులో 12 లక్షల కోట్ల రూపాయలు వడ్డీకే పోతుందన్నారు. కార్పొరేట్ సంస్థలకు, పెట్టుబడిదారులకు రాయితీలు ఇచ్చేందుకు దాదాపు 6 నుండి 7లక్షల కోట్ల రూపాయలు వారికే ధారాదత్తం చేసే విధంగా ఈ బడ్జెట్ ఉందని విమర్శించారు.శ్రామిక ప్రజల కోసం నిర్దిష్టమైన ప్రతిపాదన లేదన్నారు. దేశవ్యాప్తంగా 30 కోట్లకుపైగా ఉన్న గ్రామీణ ఉపాధి కూలీల కోసం కేవలం 85వేల కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. కూలీలకు వ్యతిరేకంగా ఈ బడ్జెట్ ఉందన్నారు. వ్యవసాయరంగానికి పదివేల కోట్లను తగ్గించారని ఆవేదన వ్యక్తంచేశారు. వ్యవసాయరంగాన్ని కార్పొరేట్ చేతుల్లో పెట్టి రైతులను కూలీలుగా మార్చే కుట్రకు మోడి సర్కార్ పూనుకుందని విమర్శించారు. వ్యవసాయరంగాన్ని మోడి ప్రభుత్వం సంక్షోభంలోకి నెట్టివేస్తుందన్నారు.ఈ బడ్జెట్ పూర్తిగా రైతు వ్యతిరేక బడ్జెట్ అన్నారు.కార్మికులు, రైతులు,శ్రామికవర్గాలకు వ్యతిరేకంగా బడ్జెట్ ఉందన్నారు. దేశవ్యాప్తంగా 16శాతం ఉన్న దళితులు, అణగారిన వర్గాల వారికి కేవలం ఐదుశాతం నిధులు కేటాయించలేదన్నారు. 7శాతం ఉన్న గిరిజనులకు కేవలం 2శాతం నిధులు కేటాయించడమేమిటని ప్రశ్నించారు.దేశంలో 50శాతానికి పైగా జనాభా ఉన్న బీసీలకు బడ్జెట్‌లో సరైన కేటాయింపులు లేవన్నారు.నల్ల చట్టాలకు అనుకూలంగా ఈ బడ్జెట్ ఉందన్నారు.దేశంలో 14 నుండి 15 శాతం ఉన్న మైనార్టీల జనాభా సంక్షేమానికి కేవలం మూడున్నర వేల కోట్లు మాత్రమే కేటాయింపు చేశారని తెలిపారు. రైతులకు ఇస్తున్న ఎరువుల సబ్సిడీని గతం కంటే 11 వేల కోట్లను తగ్గించిందన్నారు. రాష్ట్రంలో 10వేల చిన్నచిన్న పరిశ్రమలు మూతపడి ఉన్నాయన్నారు.వాటికి నిధులు కేటాయించి, కార్మికులకు పనులు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు.ఈ బడ్జెట్‌లో దేశంలో ఉండే 40శాతం సంపద ఒక్క శాతం ఉన్న ధనిక వర్గాలు,కార్పొరేట్ చేతుల్లో ఉందన్నారు. రాష్ట్రంలో ఎనిమిది మంది బీజేపీ పార్లమెంట్ సభ్యులు ఉండి రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్ నుండి నిధులు తీసుకురావడంలో విఫలం చెందారన్నారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం జరిగినా కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌కుమార్‌లు ఎక్కడా ప్రస్తావించకపోవడం బాధాకరమన్నారు. బడ్జెట్ గురించి ప్రస్తావించని కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లు తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.బీజేపీ ఎంపీలు కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్ర ప్రయోజనాలకు రాష్ట్రానికి నిధులు తేకపోతే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు బీజేపీ ఎంపీలను వెంటపడి తరిమికొట్టే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక అమలు జరపడం లేదని విమర్శించారు.రైతు రుణమాఫీకి 10వేల కోట్లు ఇప్పటికీ కేటాయించలేదన్నారు. రైతు భరోసాకు సంబంధించి అరకొర నిధులు ఇస్తున్నారని తెలిపారు.కూలీలకు భరోసా ఇవ్వడం లేదన్నారు.దళితులకు 12 లక్షల దళిత బంధు ఊసే ఎత్తడం లేదన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించి ప్రతిపాదనకు తగిన విధంగా ఏమీ లేవన్నారు. రానున్న రాష్ట్ర బడ్జెట్‌లో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలుచేయాలని డిమాండ్ చేశారు. పేదలకు ఉపయోగపడే విధంగా ఈ రాష్ట్ర బడ్జెట్ ఉండాలని డిమాండ్ చేశారు.విద్య,వైద్యానికి తగిన విధంగా ఈ బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రిని డిమాండ్‌చేశారు.కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ప్రజలు నిరసనలు ఎలా చేస్తున్నారో ఇదే పద్ధతిలో రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా సీపీఐ(ఎం) పోరాటాలు నిర్వహిస్తుందని హెచ్చరించారు.రాష్ట్ర ప్రభుత్వం చేసిన కులగణనపై భిన్నాభిప్రాయాలు ఉన్నాయన్నారు.కాంగ్రెస్ తీసుకువచ్చిన లెక్కలు ప్రకటించినప్పటికీ వాటిల్లో 22 లక్షల బీసీ జనాభా తగ్గించి చూపించారని,ఆధిపత్య కులాలకు సంబంధించి జనాభా గతం కంటే పెరిగినట్టుగా చూపించారని,దీని వల్ల రిజర్వేషన్ల సమస్య తగ్గుతుందన్నారు. ఇతరుల సౌకర్యాల విషయాలు తగ్గుతాయని ఆందోళనలు జరుగుతున్నాయని తెలిపారు.42శాతం బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలుకు చర్యలు తీసుకుంటామని చెబుతున్నారని పేర్కొన్నారు.42శాతం రిజర్వేషన్లు అమలుచేయడానికి శాసనసభలో మొదటగా బిల్లు పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తుందన్నారు. చిలుకూరు దేవాలయంలో కొన్ని మతోన్మాద సంస్థలు రామరాజ్యం పేరు ద్వారా ఆ పూజారిపై దాడి చేసి అవమానించి దౌర్జన్యానికి పాల్పడిన ఘటన జరిగిందని తెలిపారు.రంగరాజన్ ఒక ఉన్నతమైన విద్యను అభ్యసించినటువంటి లౌకిక భావాలు కలిగిన పూజారి అన్నారు. రాజ్యాంగానికి అనుగుణంగా వ్యవహరించిన పూజారి అని తెలిపారు. దళితులు దేవాలయానికి ప్రవేశానికి ప్రయత్నం చేసిన వ్యక్తి అని చెప్పారు.అతని తండ్రి దళితున్ని భుజాలపైన ఎత్తుకొని దేవాలయాల ప్రవేశానికి తీసుకువెళ్లిన వ్యక్తి అన్నారు.కొంత మంది మతోన్మాద సంస్థలు దేవాలయాల సంపదను కొల్లగొట్టడానికి రామరాజ్యం పేరుతో అక్కడ దాడులు, దౌర్జన్యాలకు పాల్పడిన ఘటన జరిగిందని తెలిపారు.సీపీఐ(ఎం) బృందం అక్కడికి వెళ్లి, అతనిని పరామర్శించి మద్దతు తెలిపామన్నారు. రాముడు,రామరాజ్యం పేరు మీద జరిగిన ఇలాంటి దౌర్జన్యాలు, దాడులకు ప్రభుత్వం వెంటనే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తుందని విమర్శించారు.కేంద్ర బడ్జెట్ పేదలకు పూర్తిగా వ్యతిరేక బడ్జెట్ అని విమర్శించారు.మోడి అధికారంలోకి వచ్చాక సంవత్సరానికి నిరుద్యోగులకు రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేశారన్నారు.ఈ బడ్జెట్‌లో నిరుద్యోగులకు ఉద్యోగాల ప్రస్తావనే చేయలేదన్నారు. అమెరికాలోని ట్రంప్ పాలనలో ఆ దేశంలోని భారతీయులకు అవమానాలు, అన్యాయాలు జరుగుతుంటే పార్లమెంట్‌లో ప్రధాని మోడి ఒక్క మాటా మాట్లాడకపోవడం విచారకరమన్నారు. మతోన్మాద కార్యక్రమాలకు మోడి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారనే తప్ప ప్రజలను పట్టించుకోవడం లేదని విమర్శించారు.ఈ విలేకర్ల సమావేశంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి.జహంగీర్, రాష్ట్రకమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహా, బట్టుపల్లి అనురాధ,పైళ్ల ఆశయ్య,మాజీ కౌన్సిలర్లు గోపగోని లక్ష్మణ్‌గౌడ్, దండ హిమబిందు అరుణ్‌కుమార్,జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, బూర్గు కృష్ణారెడ్డి,కల్లూరి మల్లేశం,దాసరి పాండు, గుంటోజు శ్రీనివాస్‌చారి, జిల్లా కమిటీ సభ్యులు గంగదేవి సైదులు,గోశిక కరుణాకర్, ఎమ్‌డి.పాషా,రాగీరు కృష్ణయ్య,బండారు నర్సింహా,అవ్వారు రామేశ్వరి గడ్డం వెంకటేశ్, మద్దెల రాజయ్య,దోడ యాదిరెడ్డి,కోమటిరెడ్డి చంద్రారెడ్డి,మల్లేపల్లి లలిత,సిర్పంగి స్వామి పాల్గొన్నారు.

## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



**- క్రీస్తు బోధనలు అందరికీ ఆచరణీయం**
**- సెమీ క్రిస్మస్ వేడుకల్లో మండల తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్.**

కొత్తగూడ మండల రిపోర్టర్ ఫిబ్రవరి 11( నిజం న్యూస్ )కొత్తగూడ మండలం లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలను మండల తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్ నెత్రుత్వం లో ఘనంగా జరిపారు.వేడుకల నేపథ్యంలో చర్చిని శోభాయమానంగా అలంకరించారు. తహసీల్దార్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో క్రైస్తవులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఏసుక్రీస్తును ఆరాధిస్తూ ప్రార్ధనలు, భజనలు, గీతాలాపనలు చేశారు. క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి పంచిపెట్టారు.ఈ కార్యక్రమం లో పాస్టర్లు, నాయకులు,పాల్గొన్నారు

## "చలో హైదరాబాద్" - కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల అమలు చేయాలి

**- సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పిలుపు.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 11,( నిజం న్యూస్).తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ నేపథ్యంలో, 2025 ఫిబ్రవరి 16న హైదరాబాద్ ఓంకార్ భవన్, బాగ్ లింగంపల్లిలో నిర్వహించనున్న రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని పార్టీ పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా, పాకాల కొత్తగూడలోని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయం ఎదుట పార్టీ రాష్ట్ర కమిటీ ముద్రించిన పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది.అదివాసి హక్కుల కోసం పోరాటం .పార్టీ నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ చంద్రన్న వాస్తు, గృహలక్ష్మి, రైతు బంధు, విద్యా భరోసా, వైద్యం హక్కు, నిరుద్యోగ భృతి వంటి ఆరు గ్యారెంటీలను ఎన్నికల ముందు హామీ ఇచ్చి, ప్రజల ఓట్లు పొందినప్పటికీ, గెలిచిన తర్వాత వాటిని అమలు చేయడంలో జాప్యం చేసిందని మండిపడ్డారు. అదివాసీల పోడు భూములకు హక్కు పత్రాలు ఇస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన తర్వాత టీఆర్ఎస్, బీజేపీ ప్రభుత్వాల్లాగే నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తోందనివిమర్శించారు.భూస్వాముల వలస పాలనకు వ్యతిరేకంగా ఉద్యమం.నాయకులు దేశీ, విదేశీ కార్పొరేట్లకు, బడా పెట్టుబడిదారులకు, భూస్వాములకు కాంగ్రెస్ ప్రభుత్వం మద్దతు ఇస్తోందని, దీనికి వ్యతిరేకంగా




ప్రతిఘటన పోరాటాలను మరింత తీవ్రతరం చేయాలని పిలుపునిచ్చారు. ఈ ఉద్యమంలో పేద, ఆదివాసి, దళిత ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని తమ హక్కులను నిలబెట్టుకోవాలని పేర్కొన్నారు. సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ పెసా చట్టం, 1/70 చట్టం, 2006 అటవీ హక్కుల చట్టాలను పూర్తి స్థాయిలో అమలు చేయించాలని డిమాండ్ చేస్తోంది. ఆదివాసీ, పేద ప్రజలు తమ హక్కులను కాపాడుకోవడానికి సదస్సులో పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరింది."చలో హైదరాబాద్" సదస్సును విజయవంతం చేద్దాం.ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ ముఖ్య కార్యకర్తలు, నాయకులు, వివిధ ప్రజాసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ముఖ్యంగా కామ్రేడ్ మొగిలి ప్రతాపరెడ్డి, కోడి సోమయ్య, మద్దెల రామయ్య, సిద్దబోయిన జీవన్, జిట్టబోయిన రామచంద్ర, గోగ్గల రాంబాబు, భూక్య శంకర్, గట్టి సాంబయ్య, పల్లపు సాంబరాజు, గుండె శ్రీను, లెంకలపల్లి రమేష్, ఇరుప సాయి, డి. ఉపేందర్, జోగ రణధీర్, సంపత్ తదితరులు పాల్గొని తమ సంఘీభావాన్ని ప్రకటించారు. 2025 ఫిబ్రవరి 16న "చలో హైదరాబాద్" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ పిలుపునిస్తోంది!

## ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపుతో అమ్మ పేరుతో మొక్కల పంపిణీ..

**- హరిత మిత్ర అవార్డు గ్రహీత. ధైద వెంకన్న.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 11,( నిజం న్యూస్ ). మహబూబాబాద్ జిల్లా కేంద్రం లో మంగళవారం మిర్త్రీ కాలనిలో నివాసం ఉంటున్న గాడిపెల్లి గిరి.సుమలత దంపతులకు. హుండీలో పూల మొక్కలు పెట్టి ఇచ్చిన హరిత మిత్ర అవార్డు గ్రహీత.ధైద వెంకన్న .ఈ సందర్భంగా మొక్కల సంరక్షకులు ధైద వెంకన్న లు మాట్లాడుతూ, రాబోయే భావితరాల కోసం నా జీవితాన్ని అంకితం చేసి 16 సంవత్సరాలుగా మొక్కలు నాటుతున్నను. మన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అమ్మ పేరుతో ఒక మొక్క నాటాలని పిలుపు మేరకు ఏప్రిల్ 1- 2024 నుంచి అమ్మ హరిత దీక్షా తీసుకొని అమ్మ పేరుతో లక్ష మొక్కలు నాటలని సంకల్పంతో ఇప్పటి వరకు నాకు వచ్చే ఆదాయంలో కొంత డబ్బులతో పూల.పండ్ల మొక్కలు. హుండీలు కోని ఇప్పటి వరకు 5 వేల మొక్కలు ఇచ్చానని అన్నారు. మీరుకూడ మీ వంతుగా రాబోయే భావితరాల కోసం మీ పుట్టిన రోజు గాని.పెళ్లి రోజు గాని. మీ అమ్మల పేరుతో మొక్కలు నాటాలని కోరుకుంటున్నా నాని అన్నారు. ఈ కార్యక్రమంలో గాడిపెల్లి వర్ష పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు



**- జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 11, (నిజం న్యూస్)ఇసుకసురూలపై కఠినంగా వ్యవహారించాలని, కేసులు నమోదు చేసి కట్టుదిట్టం చేయాలనీ అధికారులను అదేశించిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్,జిల్లా పరిధిలో అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే ప్రభుత్వ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తప్పవని ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇసుక అక్రమ రవాణా పై పోలీసు శాఖ దాడులు నిర్వహిస్తున్నాయని తెలిపారు. ఎవరైనా ఇసుక రవాణా చేస్తే కఠిన మయిన సెక్షన్స్ కింద ( పి డి పి పి యాక్ట్, మైన్స్ సెట్) కేసులు పెట్టడం జరుగుతుంది అని అన్నారు.ఇసుక అక్రమ రవాణా, నిరోధించేందుకు 100 కు డయల్ చేసి పోలీసు వారికీ సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు. జిల్లాలో ఎవరైనా, ఎక్కడైనా ఇసుకను అక్రమంగా తరలించినా, అధిక ధరలకు విక్రయించినా అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో ప్రభుత్వం కేటాయించిన ఇసుక రీచ్‌లు, స్టాక్ పాయింట్ల భద్రత చర్యలు చేపట్టనున్నట్టు సూచించారు. పోలీసు వారి సూచనలకు విరుద్ధంగా ఎవరైనా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్య అనుమతి పొందిన వారికి మాత్రమే రాష్ట్రంలో ఇసుక తరలించేందుకు, విక్రయించేందుకు అనుమతి ఉందన్నారు. ఇతరులు ఎవరైనా తాము ఇసుక సబ్ కాంట్రాక్టర్స్ అని, ఇతర పేర్లతో ఎటువంటి లావాదేవీలు జరిపినా అటువంటి వారిపై క్రమినల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్,హెచ్చరించారు.

## ఇసుక అక్రమ రవాణా ఇక బంద్



– రాజ్ కుమార్ గౌడ్, సర్కిల్ ఇన్స్పెక్టర్, మరిపెడ, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 11,( నిజం న్యూస్).మహబూబాబాద్ జిల్లా ఎస్.పి సుధీర్ రాంనాథ్ కేకన్, ఐ.పీ.ఎస్ ఆదేశాల మేరకు నేటి నుండి ఇసుక అక్రమ రవాణా పై కఠిన చర్యలు చేపట్టడం జరుగుతుందనీ మరిపెడ సీఐ. రాజ్ కుమార్ గౌడ్ తెలిపారు.మరిపెడ, సీరోలు, చిన్నగూడూర్ మండలాల్లో ఇప్పటివరకు ఇసుక రవాణా కోసం ఎలాంటి అనుమతులు లేవు.ఎవరైనా ఇసుక రవాణా చేస్తే కఠిన మయిన సెక్షన్స్ కింద ( పి డి పి పి యాక్ట్, మైన్స్ ఆక్ట్ ) కేసులు పెట్టడం జరుగుతుంది.అన్ని ఇసుక ర్యాంప్ ల వద్ద ట్రెంచ్ లు తీసాము.ఇసుక ట్రాక్టర్ ను సీజ్ చేసి కోర్టు లో డిపాజిట్ చేస్తాము.గతం లో ఇట్టి ఇసుక అక్రమ రవాణా కేసులు ఉన్న వారి పైన, ఇప్పుడు ఇంకా కఠిన చర్యలు తీసుకో బడతాయి. ప్రజలందరూ సహకరించాలని సిఐ రాజ్ కుమార్ గౌడ్ కోరారు.

## వీరభద్ర స్వామి భద్రకాళి అమ్మవారి గుడి నిర్మాణం కోసం పదివేల రూపాయలు విరాళం

**- అందించిన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు గడిల రమేష్**



గూడూరు ప్రతినిధి ఫిబ్రవరి 11 నిజం చెబుతాం గూడూరు మండలం దామరవంచ గ్రామ లో లక్ష్మీ తండాలో వీరభద్ర స్వామి భద్రకాళి అమ్మవారి గుడి నిర్మాణం కోసం దామరవంచ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడిల రమేష్ 3000 విరాళంగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాంకుడోత్ బిక్కు వాంకుడోత్ వెంకన్న బిక్కు రాందాస్ ఆలయ పూజారి వాంకుడోత్ బంగారి తదితరులు పాల్గొన్నారు

## సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతినీ జయప్రదం చేయండి

**- సేవాలాల్ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మాలోతు సురేష్ బాబు.**



తొర్రూరు ఫిబ్రవరి 11 (నిజం చెప్పుతాం)తొర్రూరు పట్టణ కేంద్రంలో ఫిబ్రవరి 15వ తేదీన జరగబోయేటువంటి బంజారాల ఆరాధ్య దైవం, బాల బ్రహ్మచారి సద్గురు శ్రీ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకల సందర్భంగా నిర్వహించేటువంటి శోభాయాత్రను జయప్రదం చేయాలని కోరుతూ టీక్యా తండాలో ఏర్పాటు చేసిన సమావేశంలో సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు సురేష్ బాబు జిల్లాలో ఉన్నటువంటి యావత్ బంజారాలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ ఆలోచన విధానం, వారి మార్గదర్శకత్వం గిరిజన బంజారాలకు ఎంతో స్ఫూర్తిదాయకమని వారు అన్నారు. వారు బోధించిన సిద్ధాంతం బంజారాలకు ఎంతో ఉపయోగకరమని అన్నారు.గిరిజనుల సమస్యలు పరిష్కారించి రాష్ట్రంలో లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వాలన్నారు. తొర్రూరు మండల కేంద్రంలో బంజారా భవన్ నిర్మాణానికి తక్షణమే ఒక ఎకరం స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు. సేవలాల్ జయంతిని పురస్కరించుకొని ఉద్యోగస్తులకు పూర్తి స్థాయి సెలవు కేటాయిస్తూ క్యాలెండర్ ఇయర్ లో చేర్చాలన్నారు. అదేవిధంగా అనేక సమస్యల్లో ఉన్న బంజారాలకు ప్రభుత్వాలు సమస్యల పరిష్కారంలో విఫలమయ్యాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పవన్, నవీన్, అఖిల్ ,భోజన, యాకీ, కిమే, తార, తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే నిర్మాణంలో రైతులు కోల్పోతున్న భూములను నేషనల్ హైవే అధికారులతో కలిసి పరిశీలించిన కలెక్టర్





జయశంకర్ భూపాలపల్లి, మొగుళ్ళపల్లీ (నిజం చెపుతాం) ఫిబ్రవరి 11: మొగుళ్ళపల్లి మండలం ఇస్సీపేట, రంగాపురం గ్రామాలలో గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే లో భూములు కోల్పుతున్న రైతులతో ముఖాముఖి మాట్లాడారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నాగ్ పూర్ నుండి విజయవాడ వరకు నూతనంగా నిర్మిస్తున్న నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవే భూపాలపల్లి జిల్లాలో టేకుమట్ల, చిట్యాల, మొగుళ్ళపల్లి మండలాల్లోని పలు గ్రామాల మీదుగా వెళ్తున్న క్రమంలో భూసేకరణ ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. మొగుళ్ళపల్లి మండలంలోని ఇస్సీ పేట, రంగాపూర్, మేదర మెట్ల, మొగుళ్ళపల్లి గ్రామాలలో సుమారు 8.78 కిలో మీటర్ల మేర నేషనల్ హైవే వెళ్తున్న క్రమంలో రైతుల నుండి భూసేకరణ చేపట్టామని, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం రైతులకు పరిహారం అందిస్తామన్నారు. రంగాపూర్ గ్రామ శివారులో 20 ఎకరాల విస్తీర్ణంలో రెస్ట్ పాయింట్ (పార్కింగ్ ఏరియా)ఏర్పాటు చేస్తున్నారని నేషనల్ హైవే అధికారులతో మాట్లాడి దానిని ప్రభుత్వ భూమి ఉన్న చోటకు మార్చాలని రైతులు కోరగా నేషనల్ హైవే అధికారులతో మాట్లాడి మార్చుటకు ప్రయత్నిస్తానని కలెక్టరు తెలిపారు.ఇచ్చిన మాట ప్రకారం జిల్లా కలెక్టర్ తమ వ్యవసాయ భూములను సందర్శించినందుకు రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హైవే పి.డి దుర్గా ప్రసాద్, ఉద్యానవన శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి, ఏ.డీ సునీల్, ఆర్డీఓ రవి,తహసీల్దార్ సునీత, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఐవి కేసులు జిల్లాలో పెరగడం ఆందోళనకు గురి చేస్తుంది

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డాక్టర్ జి మురళీధర్.**




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 11, (నిజం న్యూస్).స్థానిక ఐఎంఏ హాల్ నందు జిల్లాలోని యం. యల్. యచ్ పి లు, ఇతర లైన్ శాఖల తో మంగళవారం నిర్వహించిన సమన్వయ రివ్యూ సమావేశంనకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి మురళీధర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ, హెచ్ఐవి/ ఎయిడ్స్ స్క్రీనింగ్ పరీక్షలను ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలలో యం ఎల్ చ్ హెచ్ పి లు తప్పనిసరిగా చేయాలని ఒకవేళ నిర్ధారణ జరిగినట్లయితే అటువంటి వారిని సంపూర్ణ సురక్ష కేంద్రాలకు పంపించి నిర్ధారణ చేసి మందులు ఇప్పించాలని ఆయన పేర్కొన్నారు. హెచ్ఐవి/ ఎయిడ్స్ వ్యాధులపై క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న సిబ్బంది అవగాహన కల్పించాలని ఈ మధ్యకాలంలో హెచ్ఐవి కేసులు జిల్లాలో పెరగడం ఆందోళనకు గురి చేస్తుందని ఆయన పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది అవగాహన నిర్వహించినప్పుడు అపరిచితులతో లైంగిక సంపర్కం కూడదని, గర్భిణీ స్త్రీలకు విధిగా హెచ్ఐవి టెస్టును నిర్వహించడం ద్వారా ఒకవేళ హెచ్ఐవి పాజిటివ్ గా నిర్ధారణ అయితే తల్లి నుండి బిడ్డకు సంక్రమించకుండా చూసుకోవచ్చని ఒక నిండు జీవితాన్ని కాపాడవచ్చునని ఆయన పేర్కొన్నారు.ప్రోగ్రాం అధికారి డాక్టర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ, ఆయుష్మాన్ ఆరోగ్యం మంత్రాలలో పనిచేసే ఎంఎల్ఎహెచ్పీలు అన్ని జాతీ ఆరోగ్య కార్యక్రమాలను విజయవంతం చేయడం లో ముందంజ లో వుండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సారంగం, డాక్టర్ విజయ్ డాక్టర్ శ్రవణ్, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా ఆఫీసర్ ప్రసాద్ ,క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ జ్యోతి, సిఎస్ఓ సారయ్య, ఎస్ యు ఓ రామకృష్ణ, హెల్త్ ఎడ్యుకేటర్ లు పురుషోత్తం , గీత,సంపూర్ణ సురక్ష కేంద్రం మేనేజర్ రమేష్, కౌన్సిలర్ రమేష్ లు, యం ఎల్ యచ్ పి లు, సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ శాంత రాజ్, వర్డ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# గురువారం వాహనాల వేలం



గూడూరు ప్రతినిధి ఫిబ్రవరి 11 నిజం చెబుతాం గూడూరు మండలంలో 13.02.2025 అనగా గురువారం రోజున ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ గూడూరు నందు వివిధ కేసులలో సీజ్ చేయబడిన వాహనాలకు మహబూబాబాద్ జిల్లా ఎక్సైజ్ అధికారి శ్రీ కిరణ్ సమక్షంలో బహిరంగ వేలం వేయబడుతుంది. ఈ వాహనాలు వివిధ కేసులలో అనగా నల్ల బెల్లం, నాటు సారాయి రవాణా కేసులలో పట్టుబడినటువంటి ద్విచక్ర వాహనాలు కలవు. వేలంలో పాల్గొనదలచిన వారు స్వతహాగా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ గూడూరు నందు ఉంచబడినటువంటి వాహనాలను చూసి, బహిరంగ వేలంలో పాల్గొనగలరు. ద్విచక్ర వాహనాలకు వేలంలో పాల్గొనే వారు ?20 వేలు %జువీణ% గా, ఒక్కొక్క వాహనానికి విడివిడిగా గురువారం ఉదయం 10 గంటల లోపు చెల్లించి వేలంలో పాల్గొనాల్సిందిగా మనవి

# ఇక నుండి ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

### - సర్కిల్ ఇన్స్పెక్టర్ ,జీడి సూర్యప్రకాష్





గూడూరు ప్రతినిధి ఫిబ్రవరి 11 నిజం చెబుతాం గూడూరు మండలం సర్కిల్ పరిధిలో ప్రభుత్వ నిబంధనలకు లోబడి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే పోలీసులు చట్ట ప్రకారం , పిడిపిపి మరియు మైనింగ్ ఆక్ట్ లాంటి కఠిన మయిన సెక్షన్స్ కింద కేసులు పెట్టడం , వాహనాలను కోర్టుకు జప్తు చేయడం జరుగుతుంది. ఇసుక అక్రమ రవాణా, నిరోధించేందుకు 100 కు డయల్ చేసి పోలీసు వారికీ సమాచారం అందించి, ఇసుక అక్రమ రవాణా నిరోధానికి పోలీసులకు సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి. పోలీసు వారి సూచనలకు విరుద్ధంగా ఎవరైనా తరలిస్తే కఠిన చర్యలు తప్పవు సర్కిల్ ఇన్స్పెక్టర్ జీడి సూర్య ప్రకాష్ ఎస్సై గిరిధర్ రెడ్డి పోలీస్ సిబ్బంది

# ఉరివేసుకుని వైద్య విద్యార్థి ఆత్మహత్య



కాకినాడ, ఫిబ్రవరి 11 (నిజం ప్రతినిధి): ఉరి వేసుకుని కాకినాడ రంగరాయ వైద్య కళాశాలకు చెందిన వైద్య విద్యార్థి మృతి చెందిన సంఘటన మంగళవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. దీనిపై కాకినాడ రెండో బట్టలు పోలీసులు కేసు నమోదు చేశారు. వారు తెలిపిన వివరాల ప్రకారం పశ్చిమగోదావరి జిల్లా ఎలమంచిలి మండలం వైవి లంక బాడవ కి చెందిన రావూరి సాయిరాం(22) కాకినాడ ఆర్ఎంసిలో ఎంబిబిఎస్ ద్వితీయ చదువుతున్నాడు. మంగళవారం తెల్లవారుజామున కళాశాల వసతి గృహంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన కలకలం రేపింది. స్థానిక రంగరాయ వైద్య కళాశాలలో ఎంబిబిఎస్ సెకండ్ ఇయర్ చదువుతున్న రావూరు సాయిరాం వ్యక్తిగత కారణాలతో మనస్థాపం చెంది ఫ్యాన్ కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఫ్యాన్ కి వేలాడుతూ కనిపించిన రావూరి సాయిరాంని స్నేహితులు చూసి ఆసుపత్రికి తరలించారు. పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మృదహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిజిహెచ్ మార్చురీకి తరలించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేశారు. అసలు విద్యార్థి ఎందుకు హ్యాంగింగ్ చేసుకున్నారని కోణంలో విచారిస్తున్న పోలీసులు. దీనిపై కాకినాడ రెండో పట్టణ పోలీసులు కేసు నమోదు దర్యాప్ చేస్తున్నారు. ప్రేమ విఫలం అవడంతో ఆత్మహత్యకు పాల్పడినట్లు ప్రాథమికంగా పోలీసులు గుర్తించారు.

# పగిలిన ప్రధాన పైపులైను

### - నాలుగు రోజులు పాటు సరఫరా నిలిచిపోయే అవకాశం



కాకినాడ జిల్లా సామర్లకోట నిజం బ్యూరో( రామరాజు) ఫిబ్రవరి 11:-సామర్లకోట పట్టణ ప్రజలకు రక్షిత త్రాగునీరు అందించే ప్రధాన పైపులైనుకు ఉండూరు రోడ్ లోని అయ్యప్ప స్వామి ఆలయం వద్ద భారీ పగుళ్ళు ఏర్పడ్డాయి. దానితో రానున్న నాలుగు రోజుల్లో సామర్లకోట పట్టణ ప్రజలకు రక్షిత త్రాగునీటి సరఫరాకి ఇబ్బంది కలిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఫిల్టర్ బెడ్ నుండి నేరుగా పట్టణానికి సరఫరా అయ్యే ప్రధాన పైపులైను అయ్యప్ప స్వామి ఆలయం వద్ద సోమవారం సాయంత్రం ఒక్కసారిగా పగిలిపోయింది. దానితో దాని మరమ్మతు పనులకు మున్సిపల్ డిఈ శశిధర్, ఏఇ రమేష్ లు యుద్ధ ప్రాతిపదికన రిపేరు పనులకు పూనుకున్నారు. అయినప్పటికీ రిపేరు పనులు చేపట్టి, పగిలిన పైపు మార్పు చేసే క్రమంలో పట్టణ ప్రజలకు రక్షిత మంచినీరు అందించేందుకు సుమారు నాలుగు రోజులు సమయం పట్టవచ్చునని అధికారుల అంచనా వేస్తున్నారు. ఈ రిపేరు పనులు ముగిసే వరకు పట్టణ ప్రజలకు కుళాయిల ద్వారా బోరు నీటిని అందించే విధంగా చర్యలు చేపడుతున్నట్టు తెలుస్తోంది. ఇబ్బందుల కారణంగా త్రాగునీటి కోసం పట్టణ ప్రజలు ప్రత్యమ్నాయాన్ని వెతుక్కోవలసిన అవసరం ఎంతైనా ఉంది.

# డివీ రాఘవులుని ఎమ్మెల్సీగా గెలిపించుకుందాం. బేబిరాణి

### - లేబర్ కోడ్ల రద్దుకై సమ్మెకు సిద్ధపడమని కార్మికులకు పిలుపు..




కాకినాడ జిల్లా కాకినాడ సిటీ కచేరిపేట నిజం బ్యూరో ( రామరాజు) ఫిబ్రవరి 11 :-ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సంఘాలు బలపరిచిన పిడిఎఫ్ అభ్యర్థి డివి. రాఘవులుని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా గెలిపించుకుని ప్రజా ఉద్యమాలను బలోపేతం చేసుకుందామని సిఐటియు జాతీయ ఉపాధ్యక్షురాలు జి.బేబిరాణి సిఐటియు జిల్లా కమిటీ సమావేశంలో పిలిపునిచ్చారు.సిఐటియు జిల్లా అధ్యక్షులు దువా శేషాబాబ్జి అధ్యక్షతన జరిగిన సిఐటియు కాకినాడ జిల్లా కమిటీ సమావేశంలో జి.బేబీరాణి మాట్లాడుతూ,కూటమి ప్రభుత్వం నిరుద్యోగులకు ప్రతినెలా నిరుద్యోగ భృతి చెల్లిస్తానని వాగ్దానం చేసి ఆధికరంలోకి రాగానే అప్పులను సాకుగా చూపించి నిరుద్యోగులకు అన్యాయం చేస్తుంటే కూటమి ప్రభుత్వం బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థికి ఓటేయమని నిరుద్యోగ గ్రాడ్యుయేట్స్ ని ఎలా అడుగుతారని ప్రశ్నించారు. గత, ప్రస్తుత పిడిఎఫ్ అభ్యర్థులు జార్జ్ విక్టర్, రాము సూర్యారావు, షేక్ సాబ్జి, ఇళ్ల వెంకటేశ్వరరావు నిజాయితీగా ప్రజలకు సేవచేయడం చూసి డివి.రాఘవులను ఓటేయలని గ్రాడ్యుయేట్ ఓటర్లకు విజ్ఞప్తి చేసారు. కార్మికులను బానిసలుగా మార్చేందుకు చర్చ లేకుండా చట్టం చేసిన లేబర్ కోడ్ల రద్దుకై దేశవ్యాప్త సమ్మెకు సిద్ధపడాలని జిల్లా కమిటీ సభ్యులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, జిల్లా కోశాధికారి మలకా రమణ, జిల్లా సహాయ కార్యదర్శి దారపురెడ్డి క్రాంతి, చంద్రమళ్ల పద్మ, జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు షేక్ పద్మ, నర్ల ఈశ్వరి, రొంగల ఈశ్వరరావు, నక్కెళ్ల శ్రీను, టి.రాజా, మెడిశెట్టి వెంకట రమణ, కామేశ్వరి, వివోఏ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గంగా భవాని, ఈశ్వరి భాయి, సహకార సంఘం జిల్లా అధ్యక్షులు ఆదినారాయణ, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా చిన పాలమూరు గ్రామ దేవత మాచరమ్మ అమ్మవారి జాతర



అనపర్తి, నిజం చెబుతాం న్యూస్, ఫిబ్రవరి 11: తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మండలం చిన పొలమూరులో కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా భక్తుల పూజలందుకుంటున్న గ్రామ దేవత మాచరమ్మ అమ్మవారి జాతర వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయాన్ని, ఆలయ పరిసరాలను విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలంకరించారు. ఏటా మాఘ మాసంలో పౌర్ణమి ముందు వచ్చే ఆదివారం రాత్రి అమ్మవారి జాతర, సోమవారం తీర్థం నిర్వ హించడం ఆనవాయితీ. ఆదివారం రాత్రి అమ్మవారి ఆలయంలో గల గద్దె పీఠాన్ని కిందకు దించడంతో జాతర ప్రారంభమైంది. ఈ సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున వారు ఏర్పాటు చేసిన వీరన్నలను శిరస్సుపై ధరించిన గ్రామంలో ఊరేగిచారు. అమ్మవారి ప్రతిరూపంగా భావించే గద్దె పీఠాన్ని ఇంటింటికి తీసుకువెళ్లగా భక్తులు పాన్పులు ఏర్పాటు చేసి తూర్పు పేట కమిటీ కుర్రవాళ్ళు, ఎన్టీఆర్ కాలనీ యూత్ కమిటీ వారు తీన్మార్ డప్పులు, గరగలు, బుట్ట బొమ్మలు, గోరా గేదులు, అమ్మవారి వేషధారణలతో ఘన స్వాగతం పలికారు. అమ్మవారి గద్దె పీఠాన్ని శిరస్సు ధరించిన భక్తుని పాదాలకు పసుపు నీళ్లు పోసి కడిగి, కానుకలు సమర్పించారు, అనంతరం ఆలయానికి వేళ్ళు దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

# కాలానికి ఎవరూ అతీతులుకారు :డా.ఉమర్ ఆలీషా...

కాకినాడ జిల్లా పిఠాపురం నిజం బ్యూరో ( రామరాజు) :- కాలానికి ఏ ఒక్కరూ అతీతులు కారని,మానవుడు ఆధ్యాత్మిక,తాత్విక జ్ఞానశక్తిని గురువుల ద్వారా పొందడం వలన కాలం పెట్టే పరీక్షలను సమర్ధవంతంగా ఎదుర్కొని జీవించగలడని పిఠాపురం శ్రీ విశ్వవిజ్ఞాన విద్య,ఆధ్యాత్మిక పీఠాధిపతి డాక్టర్ ఉమర్ అలీషా ప్రబోధించారు.పిఠాపురం శ్రీ విశ్వవిజ్ఞాన విద్యాధ్యాత్మిక పీఠం వార్షిక మహాసభలు ముగింపురోజున భక్తులనుద్దేశించి పీఠాధిపతి డాక్టర్ ఉమర్ అలీషా ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు.పిఠాపురం పట్టణంలోని మహారాజా రైల్వేవారధి వద్ద ఉన్న శ్రీ విశ్వవిజ్ఞాన విద్యాధ్యాత్మిక పీఠం నూతన ఆశ్రమంలో ఈ నెల 9న ప్రారంభమైన పీఠం ఆధ్యాత్మిక,జ్ఞాన చైతన్య వార్షిక మహాసభలు మంగళవారంతో ఘనంగా ముగిశాయి.ఈ సభలు ఆఖరి రోజున టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి,పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ,జనసేనపార్టీ పిఠాపురం ఇన్చార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్,రెడ్ క్రాస్ ఏపీ స్టేట్ ఛైర్మన్ వై.డీ.రామారావు,గోదావరి డెల్టా ఛైర్మన్ ఎం.సునీల్,ఆదిత్య విద్యా సంస్థలు చైర్మన్ డా.నల్లమిల్లి శేషారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వర్మ సభలో మాట్లాడుతూ పీఠాధిపతి డాక్టర్ ఉమర్ అలీషా ఆధ్యాత్మిక సభలు నిర్వహిస్తూ విశ్వ మానవ శ్రేయస్సుకు పాటుపడుతున్నారని కొనియాడారు.ఈ సందర్భంగా ఉమర్ అలీషా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ద్వారా పేద మహిళలకు కుట్టు మిషన్లు,దివ్యాంగులకు వీల్ ఛైర్లు,అలాగే.,భవిత దివ్యాంగుల శిక్షణా కేంద్రానికి ఎలక్ట్రిక్ స్టిమ్యులేటర్,పక్షులు ఆహారం కొరకు ధాన్యపు కుచ్చులు పీఠాధిపతి డాక్టర్ ఉమర్ అలీషా చేతులమీదుగా అందజేశారు.హాజరైన ప్రముఖులందరినీ పీఠం తరపున డాక్టర్ ఉమర్ అలీషా ఘనంగా సన్మానించారు.అనంతరం భక్తులనుద్దేశించి



పీఠాధిపతి డాక్టర్ ఉమర్ అలీషా ప్రసంగించారు.కార్యక్రమంలో అహ్మద్ అలీషా,పీఠం కన్వీనర్ పేరూరి సూరిబాబు,ఆకుల రవితేజ,పింగళి ఆనందకుమార్,ఎన్టీవీ వర్మ,దేవు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులను నిండా ముంచి బీఆర్ఎస్ మహాదీక్ష చేయడం విడ్డూరంగా ఉంది

### - మండ్ల దేవన్ననాయుడు కాంగ్రెస్ నాయకులు,వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్




ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 11 (నిజం చెపుతాం)రైతుల పక్షాన ధర్నా చేసే అర్హత బీఆర్ఎస్ కు లేదని కాంగ్రెస్ నాయకులు వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు ప్రకటనలో పేర్కొన్నారు మంగళవారం వారు మాట్లాడుతూ బీఆర్?ఎస్? వర్కింగ్?ప్రెసిడెంట్? కేటీఆర్?వి దొంగ దీక్షలు అని మండ్ల దేవన్న నాయుడు అన్నారు. కాంగ్రెస్?ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులకు మేలు చేస్తుంటే ఓర్వలేకనే కేటీఆర్ ధర్నాల పేరుతో షో చేస్తున్నాడని విమర్శించారు. కేటీఆర్ తీరుపై . రైతులతోపాటు రైతు కూలీలకు సైతం ప్రభుత్వం సాయం అందిస్తేంటే కేటీఆర్?జీర్ణించుకోలేకపోతున్నాడని విమర్శించారు. “గతంలో కేసీఆర్?ప్రతి రైతుకు యూరియా ఫ్రిగా ఇస్తానని.. ఇయ్యాలే ఆయ నమీదేందుకు ధర్నా చేయలేదని” కేటీఆర్?ను ప్రశ్నించారు.గతంలో బీఆర్?ఎస్? రుణమాఫీ చేయకపోవడంతోనే కాంగ్రెస్?ప్రభుత్వంపై భారం పడిందన్నారు. కేటీఆర్?కు మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. గత బీ ఆర్ఎస్ హాయంలో వనపర్తికి చెందిన ఎమ్మెల్యే వ్యవసాయ శాఖ మంత్రిగా ఉంటూ చేసిన అభివృద్ధి, ఏంటో జిల్లా రైతులకు తెలుసని, గత ఏడాది కాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలో ఎమ్మెల్యే మేఘా రెడ్డి అవినీతి లేని పాలనను నియోజకవర్గంలో కొనసాగిస్తున్న విషయాన్ని బీఆర్ఎస్ నేతలు గమనించాలన్నారు. బీ ఆర్ఎస్ ఏ ధర్నా చేసిన ప్రజలు నమ్మరు అని పేర్కొన్నారు

# ర్చకులు రంగరాజన్ పై దాడిని తీవ్రంగా ఖండించిన అనపర్తి నియోజకవర్గం ప్రజలు, పండితులు..

అనపర్తి నిజం చెపుతాం న్యూస్, ఫిబ్రవరి 11: హైదరాబాద్ చిలుకూరి బాలాజీ టెంపుల్ ప్రధాన అర్చకులు రంగరాజన్ పై అనపర్తి చెందిన వీర రాఘవరెడ్డి దాడి చేయడం పట్ల అనపర్తికీ నియోజకవర్గం లోని ప్రజలు, ఆలయ అర్చకులు నిరసన వ్యక్తం చేశారు.. వీర రాఘవరెడ్డిని కఠినంగా శిక్షించాలని వారు కోరారు...హైదరాబాదులో చెరుకూరి బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు రంగరాజన్ పై దాడి విచారకరమని.. సామాజిక మాధ్యమాలలో కొవ్వూరి వీరరాఘవ రెడ్డి అనపర్తికి చెందిన వ్యక్తిగా ప్రచారం జరుగుతుందని ఆయన అనపర్తిని వదిలి సుమారు 20 సంవత్సరాలు దాటుతుందని.. ఆయనకు అనపర్తికి ఏ విధమైన సంబంధాలు లేవని, వీరరాఘవ రెడ్డి రామరాజ్యం పేరుతో ఒక ప్రైవేట్ సైన్యాన్ని ఏర్పాటు చేసుకుని దందాలకు పాల్పడుతున్నారని అటువంటి వారిని కఠినంగా శిక్షించాలని అనపర్తి గ్రామం ప్రజలు, ఆలయ అర్చకులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.. చిలుకూరి బాలాజీ ప్రధాన అర్చకులు పై దాడి చేయడం హేయమైన చర్యని, దాడికి పాల్పడిన వీర రాఘవరెడ్డిని అతని అనుచరులను కఠినంగా శిక్షించి ఇటువంటి సంఘటనలు పునర్కటం కాకుండా చూడాలని ఈ విషయంపై చిన్న జీయర్ స్వామి కూడా రంగరాజన్ కు సంఘీభావం తెలిపారని వారు తెలియజేశారు.

# శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ సన్నాహక సమావేశ స్థలాన్ని పరిశీలన

### - గిరిజన సేవా సంఘం నాయకులు మరియు అధికారులు



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 11 (నిజం చెపుతాం)శ్రీశ్రీశ్రీ సంతు సేవాలాల్ మహారాజ్286 జయంతినీ పురస్కరించుకొని ఉత్సవాలు వనపర్తి జిల్లా బంజారా భవన్ దగ్గర స్పెషల్ ఆఫీసర్ డిపిఆర్ఓ,డిడబ్ల్యుఓ తో పాటు జిల్లా సంత్ సేవాలాల్ సంఘం అధ్యక్షులు చంద్ర నాయక్ ఉద్యోగ సంఘం అధ్యక్షులు జాత్రు నాయక్, ఉపాధ్యక్షులు నారాయణ నాయక్, జాంగిర్ నాయక్, మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, అందరూ కలిసి సన్నాక సమావేశ స్థలాన్ని పరిశీలించడం జరిగింది. మరియు పరిశుభ్రత చేయించడం జరిగింది. వనపర్తి లో ఉన్న గిరిజనులందరూ 15వ తారీఖు నాడు ఉదయం 10:30 నిమిషాలకు భోగి బండారు కార్యక్రమం జరుగుతుంది కాబట్టి. జిల్లా ప్రజలందరికీ జిల్లా అధ్యక్షులు వారు పిలుపునివ్వడం జరిగింది. శ్రీశ్రీశ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని రాష్ట్ర, జాతీయస్థాయిలో సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేయడం జరిగింది. గిరిజన సోదరులకు తెలియజేయడం, 15వ తారీకు జిల్లా కేంద్రంలో సంతు సేవాలాల్ కార్యక్రమం ఉంటది కాబట్టి తండాలలో కానీ మండల కేంద్రాలలో గాని 15 తారీకు తర్వాత తండాలో గాని మండల కేంద్రాలలో గాని నిర్వహించుకోవాలని జిల్లా కమిటీ నిర్ణయించడం జరిగింది.

# బీఎస్పీ అధినేత్రి మామావతిని కలిసిన నాగర్ కర్నూల్ బీఎస్పీ నేతలు



నాగర్ కర్నూల్ రిపోర్టర్ 11 (నిజం చెపూతం ) ఢిల్లీలోని బీఎస్పీ అధినేత్రి, ఉత్తరప్రదేశ్ మాజీ సీఎం మాయావతిని తన నివాసంలో జన కల్యాణ్ దివాస్ 2025 అందించడానికి బీఎస్పీ నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాగర్కర్నూల్ జిల్లా అధ్యక్షులు బోనాసి రాంచందర్ మాట్లాడుతూ. నాగర్కర్నూల్ జిల్లా తరపు నుంచి రూ.2 లక్షలు అందించినట్లు తెలిపారు. జిల్లాలోని 4 అసెంబ్లీల, అన్ని మండల, గ్రామ కమిటీల నాయకుల, కార్యకర్తల, ప్రజల సహకారంతో అందించినట్లు పేర్కొన్నారు.

# కోతులను పట్టుకొని పోతే... ఓటేస్తాం

**- మాకు మందు వద్దు... బిర్యాని వద్దు.. డబ్బులు వద్దు అంటున్న గ్రామాల్లోని రైతులు ...ప్రజల ఆవేదన.**



తుంగతుర్తి ,ఫిబ్రవరి 11 నిజం చెపుతాంగత కొన్ని సంవత్సరాలుగా గ్రామాల్లో కోతులు విచ్చలవిడిగా తిరుగుతూ ఒక ప్రక్క పంట పొలాలను నాశనం చేస్తూ మరొక ప్రక్క ఎంతోమందిని గాయపరిచిన గ్రామాల్లోని సంబంధిత నాయకులు ,అధికారులు కూడా పూర్తిస్థాయిలో నివారణ కార్యక్రమాలు చేపట్టలేదు. దీనితో పంటలు వేసుకున్న రైతులు గ్రామాల్లోని ప్రజలు స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతుండముతో వినూతనమైన తమ అభిప్రాయాలను వెలబుచ్చుతున్నారు. నేడు గ్రామాల్లో ఎన్నికలు రాబోతుండగా కోతుల బారి నుండి రక్షణ కొరకు.. గ్రామాల్లో ఎన్నికల పోటీలో నిలబడుతున్న అభ్యర్థుల నుండి మేము కోరుకున్నది ఏమంటే మాకు మందు వద్దు.. బిర్యానీ వద్దు... డబ్బులు వద్దు కానీ విచ్చలవిడిగా తిరుగుతున్న కోతులను పట్టుకొని, నివారణ చర్యలు చేపట్టవలసిందిగా పోటీ చేసే అభ్యర్థులను కోరుకుంటామని.... కోతుల నివారణ చర్యలు చేపట్టే వారికి తమ అమూల్యమైన ఓటును వేస్తామని... చిరునవ్వుతో సమాధానం చెబుతున్నారు... ఏది ఏమైనా పోటీ చేసే అభ్యర్థులు తలుచుకుంటే... కానిది ఏముండదని తమ అభిప్రాయాన్ని వెల్లబుస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఓ ప్రాంతంలో ఇటువంటి కోరిక తీర్చిన అభ్యర్థిని గెలిపించినట్లు సమాచారం.

# ఆర్టీసీ బాదుడు 14 కిలోమీటర్ దూరానికి 40 రూపాయల టికెట్

**- ఎక్కడా లేనివిధంగా ఆర్టీసీ బస్ చార్జీలు పెరుగుదల.**

**- బి.ఆర్.ఎస్. మండల పార్టీ అధ్యక్షుడు అరిబండి సురేష్ బాబు.**



నేరేడుచర్ల ఫిబ్రవరి ,11 ( నిజం చెపుతాం న్యూస్ ): నేరేడుచర్ల మిర్యాలగూడ మధ్యన కేవలం 14 కిలోమీటర్ల దూరం ప్రయాణానికి పల్లె వెలుగు బస్సు టికెట్ 40 రూపాయలు వసూలు చేయడం అన్యాయమని నేరేడుచర్ల బీ ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అరిబండి సురేష్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం పత్రిక ప్రకటన విడుదల చేసి మాట్లాడారు. నేరేడుచర్ల నుండి 40 కిలోమీటర్ల దూరం ఉన్న కోదాడకు 40 రూపాయల టికెట్ వసూలు చేస్తున్న అదే ఆర్టీసీ నేరేడుచర్ల నుండి మిర్యాలగూడ కు కేవలం 14 కిలోమీటర్ల దూరం ఉన్నప్పటికీ అనాలోచిత నిర్ణయంతో 40 రూపాయలు టికెట్ వసూలు చేస్తూ సాధారణ మధ్యతరగతి ప్రజలను దోచుకుంటుందని అన్నారు. గతంలో మూసి పై వంతెన నిర్మించిన సమయాన టోల్గేట్ ఏర్పాటు చేసి పది రూపాయలు అదనంగా వసూలు చేశారని దాని కాలపరిమితి అయిపోయినదని నేడు రోడ్డు విస్తరణలో అదే ప్లేస్ లోమరో టోల్గేట్ ఏర్పాటు చేశారని అప్పటి నుండి అదనంగా వసూలు చేస్తున్న ఆ పది రూపాయలే ఇప్పుడు వీరు తీసుకుంటే సరిపోయేది అని మరో 10 రూపాయలు వడ్డించడంతో ప్రజలకు మోయలేని భారం ఏర్పడిందని పాలకులు అధికారులు పరిశీలించి పది రూపాయలు ధర తగ్గించాలని కోరారు. లేకపోతే ప్రజా ఉద్యమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. గతంలో మాదిరిగా టోల్ గేట్ కు 20 కిలోమీటర్ల పరిధిలో నివసిస్తున్న ప్రజల వాహనాలకు ఎటువంటి టోల్ ఫీస్ వసూలు చేయకూడదని అన్నారు.

# టోల్ గేటు యాజమాన్యం నిర్లక్ష్య వైఖరి పై అధికారులు జోక్యం చేసుకోవాలి



హుజూర్ నగర్ ఫిబ్రవరి 11 నిజం చెపుతాం న్యూస్ సిపిఐ ధనుంజయ నాయుడు డి వా ం డ్ ఆ ర్డీ వో కు ఇచ్చిన వినతిపత్రంలో సిపిఐ విజ్ఞప్తి నిర్లక్ష్య వైఖరితో వ్యవహరిస్తున్న చిల్లేపల్లి టోల్గేట్ య ా జ మ ా న్య ం ప్ై అధికారులు తక్షణ చర్యలు వేపట్టాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు మంగళవారం నాడు నేరేడుచర్లకు చెందిన సిపిఐ బృందం హుజూర్నగర్ ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో శ్రీనివాసులకు వినతి పత్రం ఇచ్చిన అనంతరం ఆయన మాట్లాడుతూ.... పాత నిబంధనల ప్రకారం యాజమాన్యం వ్యవహరించాలని 20 కిలోమీటర్ల పరిధిలో ఉన్న అన్ని గ్రామాలను లోకల్ యూనిట్ గా పరిగణించి వాహనదారులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని, అలాగే టోల్గేట్ లో పనిచేసే సిబ్బందిని స్థానికులకే కేటాయించాలనే నిబంధనలు ఉన్నప్పటికీ నిర్లక్ష్యంగా నిర్లజ్జగా వ్యవహరిస్తున్న యాజమాన్యంపై అధికారులు తక్షణ చర్యలు తీసుకొని ప్రజలకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గత మూడు రోజులుగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకోలు ధర్నాలు ఇతరత్రా రూపాల్లో ఉద్యమం చేసినప్పటికీ టోల్ గేట్ యాజమాన్యంలో ఎలాంటి చలనం లేదని అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ధర్నాలు రాస్తారోకో లే కాకుండా అవసరమైతే నిరాహార దీక్షలకు కూడా సిద్ధమై ఉన్నామని ఆయన తెలిపారు కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్ నేరేడుచర్ల పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి ఏఐవైఎఫ్ సూర్యపేట జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను ఏఐఎస్ఎఫ్ నాయకుడు కొమ్మరాజు వెంకట్ ఏఐవైఎఫ్ నేరేడుచర్ల పట్టణ అధ్యక్షుడు పరికె భరత్, జక్కుల రమణ తదితరులు పాల్గొన్నారు

# హెచ్ ఏ ఎం కింద జిల్లా కేంద్రం నుంచి హైవే రోడ్ల ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 11 (నిజం చెపుతాం)మంగళవారం ఉదయం కలెక్టర్ ఛాంబర్ లో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ తో కలిసి రోడ్లు భవనాలు, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో రోడ్లు లేని గ్రామాలకు బి.టి రోడ్లు వేయించడం, ఉన్న రోడ్లను మరింత అభివృద్ధి పరచేందుకు హైబ్రిడ్ యాన్యూటి మోడల్ ప్రోగ్రాం రూపొందించడం జరిగిందన్నారు. 15 సంవత్సరాల పాటు నిర్వహణతో కూడిన రోడ్ల అభివృద్ధికి వనపర్తి జిల్లా నుంచి సైతం ప్రతిపాదనలు పంపాల్సి ఉన్నందున ప్రాముఖ్యానుసారం ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ఆర్ అండ్ బి కింద వనపర్తి కొత్తకోట రోడ్డు ను కొత్తకోట వరకు నాలుగు వరసల రోడ్డు, వనపర్తి నుంచి వయ బిజినేపల్లి మీదుగా జడ్చర్ల రోడ్డు ను నాలుగా వరసల రోడ్డు గా అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు పెట్టాలని సూచించారు. అదేవిధంగా వనపర్తి పెబ్బేరు రోడ్డు,రాజనగరం నుంచి పెద్దమందడి ఉన్న రోడ్డు ను రెండు వరసల రొడ్డుగా అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. మిగిలిన రోడ్లను సైతం అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. పంచాయతీ రాజ్ శాఖకు సంబంధించి గ్రామ పంచాయతీ నుండి మండలానికి బి.టి రోడ్డు అనుసంధానం లేని పెబ్బేరు మండలం రాంపూర్ నుంచి రామమ్మ పేట, కనిమెట్ట నుంచి పాత జంగమాయపల్లి వరకు 7.30 కి.మీ రొడ్డును బి.టి. గా మార్చేందుకు ప్రతిపాదన లు సిద్ధం చేయాలన్నారు. అదేవిధంగా గ్రామ పంచాయతీల నుండి మండల కేంద్రాలకు ఉన్న రోడ్లను మరింత మెరుగు పరచేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ఇవ్వాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ రంజిత్ గంగ్వార్,రోడ్లు భవనాల శాఖ కార్యనిర్వాహక ఇంజనీరు దేశ్య నాయక్, పంచాయతీరాజ్ శాఖ కార్యనిర్వాహక ఇంజనీరు మల్లయ్య, డీ. ఈ లు సీతారామ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలి

**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 11 (నిజం చెపుతాం)బాల్య వివాహం, చేసుకున్న ప్రోత్సహించిన వారిపై కఠిన చర్యలు, బాల్య వివాహాలను ప్రోత్సహించడం, బాలలను పనిలో పెట్టుకుని కార్మికులుగా మార్చడం వంటి చర్యలకు పాల్పడేవారిపై తప్పనిసరిగా కేసు నమోదు చేయాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్ అన్నారుమంగళవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా బాలల సంరక్షణ శాఖ, జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ భరోసా అధికారులతో ఎస్పీ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లోనూ బాల్య వివాహాలకు సంబంధించిన సంఘటనలు చోటుచేసుకోవడానికి వీల్లేదని ఆదేశించారు. బాల్య వివాహాలకు బాధ్యులైన తల్లిదండ్రులు, బంధువులు, పూజారులు ప్రతి ఒక్కరిపై కేసు నమోదు చేయాలని ఎస్పీ సూచించారు. గత రెండేళ్లలో బాల్య వివాహాలకు సంబంధించిన జాబితా తీసి విచారించి బాధ్యులపై కేసులు నమోదు చేయాలని చెప్పారు. బాల్య వివాహాల నియంత్రణకు గ్రామ స్థాయిలో "గ్రామీణ స్థాయి బాలల సంరక్షణ కమిటీ(వీసీపీసీ), మండల బాలల పరిరక్షణ కమిటీ (ఎం సి పి సి)" ఏర్పాటు చేసి వాటిని బలోపేతం చేయాలన్నారు. గ్రామాల్లో ప్రతి వారం ప్రత్యేకాధికారులు, కార్యదర్శులతో అంగన్వాడీలు వీసీపీసీ కమిటీ సమావేశం నిర్వహించాలని సూచించారు. అన్ని మతాలకు సంబంధించి వివాహాలు జరిపించే పెద్దలను కూడా ఈ సమావేశాలకు ఆహ్వానించాలని చెప్పారు. బాల్య వివాహాలకు బాధ్యులైన ప్రతి ఒక్కరిపై చర్యలు ఉంటాయని సమావేశాల్లో అవగాహన కల్పించాలని ఎస్పీ తెలిపారు."చైల్డ్ మ్యారేజ్ ప్రెవెన్షన్" అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. వాళ్ళ వివాహాలు చేసుకున్న ప్రోత్సహించిన అలాంటి వారిపై రెండు సంవత్సరాల జైలు శిక్ష లక్ష రూపాయల జరిమానా ఉంటుందని ఎస్పీ తెలిపారు. బాలల సంరక్షణకు 24 గంటలు హెల్ప్ లైన్ ఫోన్ నెంబర్ '1098 అందుబాటులో ఉంటుందని, దీనిపై ప్రజల్లో అవగాహణ కల్పించాలన్నారు. 18 ఏళ్ళ లోపు పిల్లలను పనిలో పెట్టుకోవడం నేరమని, అలాంటి చర్యలకు పాల్పడే వారిపైనా కేసులు నమోదు చేయాలని ఎస్పీ ఆదేశించారు. కారా(సెంట్రల్ అడాప్షన్ రిసోర్స్ అథారిటీ) వెబ్సైటు ప్రక్రియ ద్వారా కూడా పిల్లల్ని దత్తత తీసుకోవచని చెప్పారు. ప్రభుత్వం నుంచి దత్తత తీసుకోవడం ద్వారా తల్లిదండ్రులకు పిల్లలకు ప్రభుత్వపరంగా న్యాయం భద్రత లభిస్తాయని చెప్పారు. బయట వ్యక్తుల నుంచి దత్తత తీసుకోవడం నేరమని, అందుకుగాను లక్ష రూపాయల జరిమానా మూడు సంవత్సరాల జైలు శిక్ష ఉంటుందని చెప్పారు. ఈ సమావేశంలో డిసిఆర్బి డీఎస్పీ, ఉమామహేశ్వరరావు, డి డబ్ల్యు ఓ,సుధారాణి. స్పెషల్ బ్రాంచ్ సిఐ, నరేష్, షీ టీం ఎస్సై, అంజద్, డిసిఆర్బి ఎస్సై, తిరుపతి రెడ్డి, డీసీపీవో, రాంబాబు, భరోసా కోఆర్డినేటర్, శిరీష, సఖి కేంద్రం. భరోసా కేంద్రం డిసిపి యూనిట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో అక్రణ ఇసుక రవాణా అరికట్టేందుకు ఎన్ఫోర్స్మెంట్ బృందాలు

**- అక్రమ ఇసుక రవాణా చేసేవారిపై కఠిన చర్యలు**

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 11 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లాలో అక్రమ ఇసుక వ్యాపారం చేసేవారి పై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి హెచ్చరించారు. మంగళవారం మధ్యాహ్నం కలక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, స్టేషన్ హౌజ్ ఆఫీసర్లు, తహసీల్దార్లతో జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. జిల్లాలో 12 ఇసుక రీచ్ లు ఉన్నాయని, గృహ నిర్మాణాలు చేపడుతున్న జిల్లా ప్రజలకు మన ఇసుక వాహనం ద్వారా తక్కువ ధరకే ఇసుకను ఇంటివద్దకు సరఫరా చేస్తున్నామని తెలిపారు. మన ఇసుక వాహనం ద్వారా కాకుండా రీచ్ ల నుండి అక్రమంగా ఇసుక తరలించి జిల్లా ప్రజలకు, ఇతర జిల్లాలకు అధిక ధరకు అక్రమంగా రవాణా చేస్తున్న వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి రీచ్ కు ఎన్ఫోర్స్మెంట్ బృందం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తహసిల్దార్, ముగ్గురు పోలీస్ సిబ్బంది ఒక రెవెన్యూ సిబ్బందితో ఎన్ఫోర్స్మెంట్ బృందాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్ఫోర్స్మెంట్ బృందాలు రాత్రి, పగలు చూడకుండా రీచ్ ల పై ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనాలను సీజ్ చేసి యజమాని పై కేస్ బుక్ చేయాల్సిందిగా ఆదేశించారు. ఎన్ఫోర్స్మెంట్ వాట్సాప్ గ్రూప్ పెట్టి అందులో ఆకస్మిక తనిఖీ ఫోటోలు, సమాచారం ఎప్పటికప్పుడు పెట్టాలని సూచించారు. ఎన్ఫోర్స్మెంట్ బృందం ద్వారా ఒక ట్రాక్టర్ పట్టుకుంటే రూ. 500 టిప్పర్ పట్టుకుంటే రూ. 1000 బహుమానంగా ఇస్తానని ప్రకటించారు. ప్రతి మన ఇసుక వాహనానికి జి.పి.ఎస్. ట్రాకింగ్ సిస్టం పెట్టాలని, ఒక ట్రిప్ బుక్ చేసుకొని అంతకు మించి ఇసుక తరలించి అక్రమంగా సొమ్ము చేసుకుంటున్నట్లు తన దృష్టికి వచ్చినట్లు తెలిపారు. అలాంటి వాహనాలను సైతం సీజ్ చేయాలన్నారు. పెబ్బేరు మండలం రామన్నపేట, వీపనగండ్ల మండలం తుమ్మంట రీచ్ ల నుండి ఎక్కువగా అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు తన దృష్టికి వచ్చినట్లు తెలిపారు. ప్రతి రీచ్ వద్ద సి.సి. కెమెరాలు, లైట్లు, ప్రచార ఫ్లెక్సీ లు, పెట్టాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ మాట్లాడుతూ అక్రమ ఇసుక వ్యాపారం పై ఉక్కుపాదం మోపేందుకు పోలీస్ ఉన్నతాధికారుల నుండి ఆదేశాలు అందాయని, రెవెన్యూ అధికారులతో కలిసికట్టుగా పనిచేసి ఎక్కడికక్కడ తనిఖీలు నిర్వహించి ఆక్రణ ఇసుక రవాణాను అరికట్టేందుకు తనవంతు కృషి చేస్తానని చెప్పారు. మండల పోలీస్ అధికారులు బాధ్యతాయుతంగా పనిచేసి అక్రమ ఇసుక రవాణాను అరికట్టి జిల్లా రెవెన్యూ పెంచేందుకు కృషి చేయాలని సూచించారు. అదనపు కలక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, డిఎస్పీ వేంకటేశ్వర రావు, ఆర్డీఓ సుబ్రమణ్యం, సి. ఐ లు, స్టేషన్ హౌజ్ ఆఫీసర్లు, తహశీల్దార్లు, మైనింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా చేసిన డంపింగ్ చేసిన కఠిన చర్యలు

**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 11 (నిజం చెపుతాం)జిల్లా పరిధిలో అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే ప్రభుత్వ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తప్పవని ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వనపర్తి జిల్లా పరిధిలో ఇసుక అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఇక్కడ ఇసుక అక్రమ రవాణా చేసే వారిపై ప్రత్యేక నిఘా ఉంటుందన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తరలింపు, విక్రయం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారుజిల్లాలో అనుమతి లేకుండా ఇసుకను తరలించడం, అక్రమంగా నిల్వ చేయడం వంటి కార్యకలాపాలను నిరోధించేందుకు పోలీసు శాఖ ప్రత్యేక దాడులు నిర్వహిస్తోంది. ఇప్పటికే అనేక ప్రాంతాల్లో దాడులు చేసి, నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఇసుక అక్రమ రవాణా చేసేవారిపై ప్రివెన్షన్ ఆఫ్ డ్యామేజ్ టు పబ్లిక్ ప్రాపర్టీ (పి డి పి పి) చట్టం, మైన్స్ అండ్ మినరల్స్ చట్టం (మైన్స్ అండ్ మినరల్స్ యాక్ట్) ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ అనుమతులు తప్పనిసరిప్రభుత్వ అనుమతులున్న వారికి మాత్రమే ఇసుక రవాణా చేయడానికి , విక్రయించేందుకు హక్కు ఉందని, ఇతరులెవరైనా ఇసుక రవాణాకు పాల్పడితే, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇసుక అక్రమ రవాణా గురించి ప్రజలు సమాచారం అందించాలని, 100, లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 6303923200 నెంబర్లకు కాల్ చేసి సమాచారం అందించాలని సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఇసుక అక్రమ రవాణా అక్రమ డంపింగ్ చేసే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అక్రమ రవాణా అక్రమ డంపింగ్ చేసే వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని ఎస్పీ హెచ్చరించారు.



## దళిత ఎమ్మెల్యే పై అసత్య ఆరోపణలు చేయడం తగదు

తుంగతుర్తి, ఫిబ్రవరి 11 నిజం చెపుతాం తుంగతుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటినుండి నేటి వరకు ప్రతి గ్రామంలో గడపగడపకు తిరిగి నాయకులను కార్యకర్తలను పలకరించి వారి అభివృద్ధిలో భాగస్వామ్యం వ్యక్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న అన్నారు. మంగళవారం నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడుతూ... తుంగతుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఉన్నప్పటికీ ఆయన సంప్రదించకుండానే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులమని చెప్పుకుంటూ అగ్రకుల నాయకుల ఆదరాభిమానుల కోసం నియోజకవర్గ కోసం అహర్నిశలు కష్టపడుతూ పనిచేస్తున్న ఎమ్మెల్యే పై ఉన్నది లేనట్టుగా చెప్పి వారి వ్యక్తిగత ప్రయోజనాల కోసం అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్న పెద్ద నాయకులకు ఎమ్మెల్యే పై తప్పుడు సమాచారం ఇచ్చుకుంటూ దొంగచాటుగా పదవులు తెచ్చుకోవడమే కాకుండా ఎమ్మెల్యే పే అనుచిత వ్యాఖ్యలు చేయడం అర్ధరహితమన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కోసం పనిచేసే వ్యక్తులకు పార్టీ పదవులను ఎమ్మెల్యే అందించడం జరుగుతుందని, అది తెలియకుండానే నియోజకవర్గంలో ఎమ్మెల్యే పెత్తానం చెల్లదని ఆయన సంతకం చెల్లదని పిచ్చిపిచ్చి వ్యాఖ్యలు చేస్తూ దళిత ఎమ్మెల్యే పై విషం చిమ్ముతున్నారని మండిపడ్డారు. అలాంటిది పార్టీ గీత దాటి ఎమ్మెల్యే పై నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్న వ్యక్తులకు క్రమశిక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు మారగాని వెంకటయ్య, జిల్లా నాయకులు దాసరి శ్రీను,సీనియర్ నాయకులు కలకోట్ల మల్లేష్, గుగులోతు రవి, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ పట్టణ మహిళ అధ్యక్షాలుగా ఎంపికైన చప్పిడి సావిత్రి



హుజూర్ నగర్ ఫిబ్రవరి 11 నిజం చెపుతాం న్యాస్మం త్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి మరియు కోదాడ శాసనసభ్యులు ఉత్తం పద్మావతి సహకారంతో ఆ పుణ్య దంపతులు ఆశీస్సులతో మరొకసారి మహిళా అధ్యక్షురాలుగా ఎన్నికైన చప్పిడి సావిత్రి ప్రసాద్ హుజూర్నగర్ టౌన్ మహిళా అధ్యక్షురాలుగా చప్పిడి సావిత్రి ఎన్నికయ్యారు. హైదరాబాదులోని గాంధీభవన్లో జాతీయ అధ్యక్షురాలు అలకలంబ ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షురాలు సునీతా రావు మరియు జిల్లా అధ్యక్షురాలు అనురాధ కిషన్ రావు నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది. తన నియామకానికి సహకరించిన మంత్రి వర్యులు ఉత్తంకుమార్ రెడ్డి కి ఎమ్మెల్యే పద్మావతి కి అలకలాంబ గకి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు

## విద్యార్థుల మంచి మార్కులు సాధించినప్పుడే గుర్తింపు



తుంగతుర్తి ఫిబ్రవరి 11 నిజం చెపుతాం పాఠశాల విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించినప్పుడే గుర్తింపు లభిస్తుందని తుంగతుర్తి మార్కెట్ చైర్మన్ తీగల కరుణ శ్రీ గిరిధర్ రెడ్డి అన్నారు సూర్యాపేట జిల్లా నూతనకల్ మండలం ఎర్రపహాడ్ గ్రామంలోని హైస్కూల్లో మంగళవారం 10వ తరగతి విద్యార్థులకు అశోక చక్రవర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మార్కెట్ చైర్మన్ సహకారంతో పరీక్షా ప్యాడ్లు,పెన్నులు, స్కేలు,పెన్సిల్ పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్,సభ్యులు మూడ్ మోహన్ నాయక్ మరికంటి అశోక్, వినోద్ నాయక్ పాఠశాల ఉపాధ్యాయులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న ఆర్ఎంపీ కి ఆర్థిక సాయం



గరిడేపల్లి ఫిబ్రవరి 11(నిజం చెపుతాం) సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం రాయని గూడెం గ్రామంలో ఖమ్మం ప్రసున హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ బాల భాస్కర్ రెడ్డి ప్రత్యేక చొరవతో. మార్కెటింగ్ మేనేజర్ శివ ఆధ్వర్యంలో మంగళవారం రోజు కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న ఆర్ఎంపి పిడమర్తి గురవయ్య కి 20 000 రూపాయల ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గరిడేపల్లి మండల తెలంగాణ ఆర్.ఎం.పి పీఎంపీ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం అధ్యక్షులు మల్లికంట శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ చారి, కోశాధికారి పూర్ణ చారి, సోషల్ మీడియా అధ్యక్షుడు మచ్చ రమేష్, ఆర్గనైజింగ్ డైరెక్టర్స్ వీరస్వామి, శ్రీనివాస్, బిక్షం, సైదా బాబు తదితరులు పాల్గొన్నారు.



- బతుకు దెరవుకై.. వలసవచ్చిన... అడవిబిడ్డలు
- గోదావరి తీరాన ఆవాసం
- ముమ్మరం గాసాగుతున్న.. మిర్చి కోతలు
- దళారుల దగాకు బలవుతున్న అడవి బిడలు

# ఇసుక తిన్నెలే పట్టు పరుపులు.... చెలిమ నీరే అమృతం...

పిబ్రవరి11 ఉమ్మడి ఖమ్మం బ్యూరో( నిజం న్యూస్ ): గోదావరి తీరాన ఇసుక తిన్నెలే పట్టుపరుపులు, చెలిమె నీరే వారికి అమృతం..... ఇదీ కూలి పనుల కోసం వలస వచ్చిన ఆదివాసీల ప్రస్తుత జీవన ముఖచిత్రం.భద్రాచలం నియోజకవర్గంలో మిర్చికోతలు ముమ్మరంగా సాగుతున్న నేపథ్యంలో తెలంగాణా,ఛత్తీస్గఢ్ సరిహద్దుల్లోని అటవీ గ్రామాలకు చెందిన వేలాదిమంది ఆదివాసీలు మిరప కోతలు కోసేందుకు భద్రాచలం నియోజకవర్గంలోని చర్ల, దుమ్ముగూడెం, వెంకటాపురం, వాజేడు గ్రామాలకు తాత్కాలికంగా వలస వచ్చారు.గోదావరి నదీతీరాన ఇసుక తిన్నెల్లో పాకలు వేసుకుని అక్కడినుండి కూలిపనులకు వెళ్తున్నారు.బతుకుతెరువు కోసం వలస వచ్చిన అడవి బిడ్డలు తెల్లవారు జామున నిద్రలేచి వంటలు కొరకు కట్టెపుల్లలు కోసం సుమారు మూడు నాలుగు కిలోమీటర్ల దూర ప్రాంతాలకు వెళ్లి నెత్తిపై కట్టెల బరువుతో పడరాని పాట్లు పడుతారు. బతుకుదెరువు కోసం అడవి బిడ్డలు పడే కష్టాలు అన్నీఇన్నీకావు. రాత్రి వేళ కమ్ము చీకట్లో గోదారి తీరాన ఇసుక తిన్నెలపై మంచు కురుస్తున్న లెక్కచేయకుండా జీవన పోరాటం సాగిస్తున్నారు.. ఛత్తీస్గడ్ లో వరస ఎన్కౌంటర్లు జరుగుతుండడంతో భయానక వాతావరణం నుండి బయటకు వచ్చి మిర్చి కోత కూలి పనులు చేసుకొని ప్రశాంతంగా జీవనం సాగిస్తున్నారు.

### రెండు నెలలు అడవి బిడ్డల అష్ట కష్టాలు..

ఛతీష్గడ్ రాష్ట్రంలోని. బీజాపూర్. సుకుమా. జిల్లాల్లోని అటవీ ప్రాంత గ్రామాలైన గంగులూర్. టేకుమెట్ట. యాంపురం. జరిపల్లి. ఉడతమల్ల. నిమ్మలగూడెం కరిగుండం. తదితర గ్రామాల నుండి ఆదివాసి బిడ్డలు.భద్రాచలం డివిజన్ లోని మిర్చితోటలకు వలస వచ్చి కూలి పనుల అనంతరం తిరిగి వారి గ్రామాలకు చేరుకుంటారు. ప్రతి ఏటా ఫిబ్రవరి నెల నుండి ఏప్రిల్ నెల వరకు కూలి పనులు చేసుకొని విప్పపూలు రాలే సమయానికి తమతమ గ్రామాలకు చేరుకుంటారు. చిన్నా పెద్ద తేడా లేకుండా ఇంటి ల్లి పాది మండుటెండలను సైతం లెక్కచేయకుండా కూలి పనులు చేసి అంతో ఇంతో సంపాదించుకుని సంతోషంగా తమ ప్రాంతానికి వెనుదిరుగుతారు.

### దళారుల దగాకు బలవుతున్న అడవి బిడ్డలు..

చతీష్ గడ్ నుండి కూలి పనుల కోసం తెలంగాణ కు వస్తున్న ఆదివాసీలు దళారుల దగాకు బలవుతున్నారు. కొంతమంది దళారులు ఆదివాసీలకు మాయమాటలు చెప్పి వారి పేరుతో రైతుల వద్ద నుండి ముందుగానే కమిషన్లు గుంజుతున్నారు. చిన్నా పెద్ద తేడా లేకుండా ఒక్కొక్కరికి 300 నుండి 400 వరకు రైతుల వద్ద కమిషన్లు తీసుకొని అటు ఆదివాసీలను ఇటు రైతులను దగా చేస్తున్నారు. వాహనాలపై వస్తున్న ఆదివాసీల జాడ ముందుగానే పసిగట్టి తెలంగాణ బోర్డర్ దాటగానే వాహనాలను ఆపి బేరాన్ని కుదిరించుకుంటున్నారు. ఒక ప్రాంతం పేరు చెప్పి మరొక ప్రాంతానికి పంపుతూ ఆదివాసీలను మోసం చేస్తున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా లోని గ్రామాల పేర్లు చెప్పి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు కూడా పంపిన దాఖలాలు ఉన్నాయి. కొందరు ఆదివాసీలకు కూలి డబ్బులు ఇవ్వకపోవడంతో సుదూర ప్రాంతం నుండి నడిచి వచ్చిన దాఖలాలు కూడా గతంలో ఉన్నాయి. అడవి బిడ్డల కష్టాన్ని దోచుకుంటున్న దళారులను అధికారులు కట్టడి చేయవలసిందిగా ఆదివాసీలు కోరుతున్నారు.





# ఘనంగా గ్రాండ్ టెస్ట్ బహుమతుల ప్రధానోత్సవం

- కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు
- సమాజ హితము కోరే వారే జర్నలిస్టులు
- టిపిసిసి డెలిగేట్ లెఫ్ట్ కెనాల్ మాజీ చైర్మన్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి



కోదాడ న్యూస్, ఫిబ్రవరి 11 ( నిజం చెపుతాం )సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ పట్టణ కేంద్రంలో కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రాండ్ టెస్ట్ లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్సవం కార్యక్రమం మంగళవారం పట్టణంలోని పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు అధ్యక్షతన వహించిన ఈ కార్యక్రమానికి పలువురు ముఖ్య అతిథులు హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ మాజీ లెఫ్ట్ కెనాల్ చైర్మన్ టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి మాట్లాడుతూ... జర్నలిస్టులు ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూనే ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల యొక్క ప్రతిభను వెలికి తీసేందుకు మంచి కార్యక్రమం నిర్వహించడం నిజంగా అభినందనీయమన్నారు. మొట్టమొదటిసారిగా ఎక్కడ నిర్వహించని గ్రాండ్ టెస్ట్ మీడియా ఆధ్వర్యంలో నిర్వహించారని ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో కూడా మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. గత కొంతకాలంగా జర్నలిస్టులు ఇళ్ల స్థలాలు లేక ఇబ్బందులు పడుతున్నారని తప్పనిసరిగా కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సారథ్యంలో మీ కల త్వరలోనే సహకారం అవుతుందన్నారు. అనంతరం జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు మాట్లాడుతూ.... కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా ప్రింట్ మీడియా వారితో నాకు విడదీయారాని పరిచయం ఉందని, తప్పనిసరిగా జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తారని తెలిపారు. అనంతరం టి యు డబ్ల్యూ జే హెచ్ 143 యూనియన్ జిల్లా అధ్యక్షులు వజ్జే వీరయ్య మాట్లాడుతూ... జర్నలిజం కత్తి మీద సాము లాంటిదని ప్రభుత్వాలు మారుతున్న పాలకులు మారుతున్న జర్నలిస్టుల సమస్యలు మారడం లేదన్నారు. గత ప్రభుత్వంలో కూడా జర్నలిస్టుల సమస్యల పరిష్కారమవుతాయని ఆశగా ఎదురు చూసామని కానీ అది సాధ్యం కాలేదని ప్రస్తుత ప్రభుత్వంలోనేన సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశిస్తున్నామని తెలిపారు. అనంతరం సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజనగౌడ్ మాట్లాడుతూ... ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో గ్రాండ్ టెస్ట్ నిర్వహించడం అభినందనీయమని అన్నారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి తప్పనిసరిగా కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య పరిష్కరిస్తారని ఆ నమ్మకం మాకు ఉందంటూ తెలిపారు. అనంతరం కోదాడ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా నియమితులైన ఏపూరి తిరుపతమ్మ, సుదీర్ దంపతులను మీడియా ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగిరెడ్డి, యూనియన్ ప్రధాన కార్యదర్శి హారి కిషన్, ఎంఈఓ సలీం షరీఫ్, ఎలక్ట్రాని మీడియా జిల్లా అధ్యక్షులు శ్యాంసుందర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరావు, వంగవీటి శ్రీనివాసరావు, కోలిచలం నరేష్, సిరికొండ శ్రీనివాస్, సోమపంగు గణేష్, పూర్ణచంద్రరావు,యం లక్ష్మణ్, వేజెండ్ల శివ, టి. సైదులు, కె. సైదులు, యం సురేష్, జి. రాము, జి వెంకటనారాయణ, శేఖర్, గోపాల్, వాసు, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# చిలుకూరు కాలవొడ్డు శ్రీ శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు మరియు ఆకు పూజలు







చిలుకూరు రూరల్ న్యూస్ ఫిబ్రవరి 11( నిజం చెపుతాం ) ఫిబ్రవరి నెల మాఘమాసం, 11 వ తేదీ, 2 వ,మంగళవారం, సందర్భంగా మన చిలుకూరు కాల్వొడ్డు శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం లో , భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి దివ్య దర్శనం తో సకల శుభాలు కలగాలని కోరుకుంటూ,ఉదయం ప్రత్యేక అభిషేకాలు ఆకు పూజలు, నిర్వహించారు .మధ్యాహ్నం భక్తులకు అన్నదానం కార్యక్రమం ఆలయం కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి అన్నప్రసాదాన్ని దాతలు సహకారం తో చిలుకూరు వాస్తవ్యులు శ్రీ అలసకాని. శ్రీనివాసరావు, పద్మ దంపతులు అన్నదానం కొరకు సహకారం అందించారు. అలాగే ప్రత్యేకంగా శ్రీ హనుమాన్ చాలీసా 41 సార్లు ఖమ్మం వాస్తవ్యులు శ్రీ నివాస్ గుప్త వారి పరివారం ,వాయిద్య సహకారం, కోర్స్ పాడే మహిళలు చే హనుమాన్ చాలీసా పారాయణము జరిగింది. ఇట్టి కార్యక్రమం ఏర్పాటు చిలుకూరు వాస్తవ్యులు శ్రీ కొల్లు. సత్యనారాయణ , లక్ష్మీ దంపతులు సహకారం తో ఏర్పాటు చేశారు. ఆలయం అర్చకులు వారికి స్వామి వారి దివ్య ఆశీస్సులు తో, శేష వస్త్రం తో సన్మానం చేశారు. దేవాలయ కమిటీ చైర్మన్ కోడారు వెంకటేశ్వర్లు చిలుకూరు గ్రామంలో ఉన్న చిలుకూరు పోలీసు స్టేషన్ ఎస్.ఐ. ని మరియు ఏఎస్ఐ గారిని సిబ్బందితో సహా ప్రత్యేకంగా ఆహ్వానించిగా వారి యొక్క ఆహ్వానాన్ని మన్నించి విచ్చేసి ఏ.ఎస్.ఐ. ఎస్ వెంకటేశ్వరరావు గారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదానం ప్రసాదం స్వీకరించడానికి గాను కోదాడ వాస్తవ్యులు వల్లభనేని.పాపారాణి, సాయి, సాయి వివేక్, వారు 11 స్టీలు ప్లేట్లు అందజేశారు. ఆలయం ఛైర్మన్ కొడారు వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు లక్ష్మయ్య, చంద్రయ్య సమ్మిరెడ్డి ,వీరభద్రం శ్రీనివాసరావు లక్ష్మీ, రోజా భవాని, మంగమ్మ, సుజాత, పద్మ, భక్తులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## కాకరవాయి గ్రామంలో ఏప్రిల్ 3న దొడ్డి కొమరయ్య విగ్రహ ప్రతిష్టాపన

### - దొడ్డి కొమురయ్య ఆశయాలను కొనసాగిద్దాం



తిరుమలాయపాలెం ఫిబ్రవరి 11 నిజం చెబుతాం న్యూస్,,భూమికోసం భుక్తి కోసం నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన మహోత్తర వీర తెలంగాణ సాయుధ పోరాటం లో అసువులు బాసిన అమరజీవి దొడ్డి కొమరయ్య ఆశయాలు కొనసాగిస్తామని పలువురు వక్తలు పేర్కొన్నారు మంగళవారం మండల పరిధిలోని కాకరవాయి గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య విగ్రహ సన్నాక సమాసం సమావేశంలో వారు మాట్లాడుతూ నిజాం పాలనకు వ్యతిరేకంగా ముందుండి పోరాడిన దొడ్డి కొమరయ్యను నిజాం సైన్యాలు నిర్దాక్షిణంగా తుపాకి తూటాలతో కాల్చి చంపేశారని ఆయన ఆశ సాధన కోసం నేటి యువతీ యువకులు ముందుండి పని చేసినప్పుడే ఆయన ఆశయం నెరవేరుతుందని వారు తెలిపారు ఈ సందర్భంగా కాకరవాయి గ్రామంలో దొడ్డి కొమరయ్య విగ్రహ ప్రతిష్టాపన ఏప్రిల్ మూడో తేదీన జరుగుతుందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో బోర లింగయ్య గుండెబోయిన గంగరాజు వీరబోయిన నాగయ్య గుండాల ఎల్లయ్య వీరబోయిన వెంకన్న గుండాల వెంకన్న వీరబోయిన దేవేందర్ గుండెబోయిన వీరయ్య గుండాల లింగయ్య వీరబోయిన దేవలింగం వీరబోయిన గంగయ్య బోరా ఎలమంచి గుండెబోయిన రవి వీరబోయిన గంగరాజు గుండాల గంగరాజు కాకరవాయి యాదవ్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఢిల్లీలోని ఎంపీ డీకే అరుణ సమక్షంలో బిజెపిలో చేరిన సేవాలాల్ శ్రీనివాస్ నాయక్ దంపతులు



షాద్ నగర్ నిజం చెపుతాం ఫిబ్రవరి 11 సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు సభావత్ శ్రీనివాస్ నాయక్, ఆయన సతీమణి సభావత్ విజయ ఎంపీ డీకే అరుణ సమక్షంలో భారతీయ జనతా పార్టీలో కలవడం జరిగింది. కేంద్రంలో నరేంద్రమోదీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమాలకు ఆకర్షితులయ్యామని, బీజేపీ కుటుంబంలో భాగస్వాములు కావాలనే కోరిక వ్యక్తం చేయడంతో వారికి కాషాయ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. కష్టపడి పనిచేస్తే పార్టీలో తప్పక గుర్తింపు లభిస్తుందని ప్రోత్సహించడం జరిగింది. మాజీ ఎంపి సీతారాం నాయక్, బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కళ్యాణ్ నాయక్ నేతృత్వంలో ఈ చేరికలు జరిగాయి. ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయక్ నేనావత్, రాష్ట్ర నాయకులు రితేష్ రాథోడ్ పాల్గొన్నారు..

# ఇందిరమ్మ ఇళ్లకు ఉచిత ఇసుక కరువాయే

### - పదవి మీద పెత్తనం మాది
### - పాలేరు వాగులో జోరుగా కొనసాగుతున్న మాఫియా

పాలేరు ఫిబ్రవరి 11 నిజం చెపుతాం న్యూస్,,తెలంగాణ ప్రభుత్వంలో కొత్త రూల్స్ కొత్త పద్ధతిగా, ఆంధ్ర ముఖ్యమంత్రి చంద్రబాబు బాటలో రేవంత్ రెడ్డి,త్వరలో గ్రామాలలో కొత్త వ్యవస్థ ఇందిరమ్మ కమిటీలు,ఏపీ సిఎం చంద్రబాబు నాయుడు తమ రాష్ట్రంలో అమలు చేస్తున్న ఓ విధానాన్ని సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణలోని అమలు చేసేందుకు రెడీ అయినట్లు తెలుస్తుంది,ఇది ఇలా ఉండగా అధికారులు ఉన్నారు మాకేం భయం, అనే విధంగా ఇసుక మాఫియా చెలరేగుతుంది పాలేరు వాగులో కాకరవాయి గ్రామంసీఎం ఇసుక పై తన సొంత నిర్ణయం తీసుకున్నట్టు వెలుగులోకి వచ్చింది,ఇకనైనా పాలేరు వాగులో మాఫియాకు ఆనకట్ట కడతారు అధికారులు, ఏం జరిగిందో తెలియదు, పడమర తండా, హైదరాసాయిపేట, ఆకేరు వాగులో రాత్రికి రాత్రే 7 ట్రాక్టర్లు పట్టుకొచ్చిన అధికారులు,కాకరవాయి పాలేరు వాగుపై రాత్రి పగలు తేడా లేకుండా, విచ్చలవిడిగా నడుస్తున్న పట్టించుకోని అధికారులు, అసలేం జరుగుతుందో వారి వెనకాల ఎవరున్నారు, నాయకులకు అధికారులకు ఇసుక మాఫియా కు సంబంధం ఏంటి, తిక్కమక్క అవుతున్న పడమర తండా కు దొరికిన ఇసుక ట్రాక్టర్ల ఓనర్లు, గ్రామస్తులు,నా వెనకాల నాయకులు ఉన్నారు, అధికారులు వస్తే నాకేం భయం, చెలరేగుతున్న సుద్ధ వాగు తండా మాజీ సర్పంచ్,అతని వెనకాల ఉన్న అధికారులు ఎవరు, నాయకులు ఎందరు, సిసి రోడ్ల వంకతో ఒక్క రోజుకి వెయ్యిలు కుమ్ముకుంటున్న మాజీ సర్పంచ్,సిసి రోడ్లకు పర్మిషన్లు ఇచ్చారా, అసలు ఇచ్చింది ఏ అధికారి మాజీ సర్పంచ్ అతను పై దృష్టి పెట్టనున్న అధికారులు,అతను వెనకాల పది ట్రాక్టర్లు అవన్నీ నాయే, నా వెనకాల నాయకులు ఉన్నారు, అధికారులు ఉన్నారు, నీకేం భయం,ఒక రోజుకి పాలేరు వాగులో 50 నుండి 60 లోపు ట్రిప్పుల ఇసుక తవ్వకాలు,ఏ అధికారి అటు పక్క రారు, వారికో న్యాయం మాకు న్యాయమా దొరికిన టాక్టర్ల ఓనర్లు,సీఎం రేవంత్ రెడ్డి ఉచిత ఇసుక తెలంగాణలోనే అమలు చేసేందుకు రెడీ అయినట్లు తెలిసింది, ఏపీ వాలంటీర్లు వ్యవస్థ తరహాలో రాష్ట్రంలో ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేసేందుకు సమాలోచనలు చేస్తున్నారు,ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరేవేసెందుకు, ఇందిరమ్మ ఇళ్లకు ఉచితంగా ఇసుక సరఫరా చేయాలని, సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు, వినియోగదారులకు తక్కువ ధరకే ఇసుక లభించేలా చూడాలన్నారు బ్లాక్ మార్కెట్ ను అరికట్టి,పేదలకు ఇసుక అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు,ఇసుక మాఫియా పై అధికారులు ఉక్కు పాదం మోపాలని ఏ వాగులోనైనా అక్రమ రవాణా చేస్తే, ఎంతటి వారినైనా సహించేది, లేదని తేల్చి చెప్పారు,ఇసుక అక్రమ రవాణా అడ్డుకట్ట బాధ్యతను కలెక్టర్లు ఎస్పీలకు ఇవ్వాలని సూచించారు,ఇకనైనా ఆగేనా పాలేరు వాగులు ఇసుక రవాణాఅవినీతి అంతం వైపు అడుగులు వేసే అధికారులకు ఉక్కు పాదం రానున్నదా,



## అభయాంజనేయస్వామీ దేవాలయ వార్షికోత్సవ వేడుకలలో జగదీశ్వర్ గౌడ్

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 11 ( నిజం చెపుతాం ) : – గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నేతాజీ నగర్ కాలనీ లో శ్రీ అభయాంజనేయ స్వామీ దేవాలయ వార్సికోత్సవము సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ ఈ కార్యక్రమంలో జగదీశ్వర్ గౌడ్ తో పాటు గా అశోక్ గౌడ్ మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ దోర్నాల రవికుమార్ గౌడ్ లకి ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాల తో సత్కరించి స్వామి వారి ఆశీస్సులను ఆలయ అర్చక బృందం అందించారు. ఈ కార్యక్రమంలో అభయాంజనేయ స్వామీ ఆలయకమిటీ అధ్యక్షులు ఉప్పరి.శేఖర్ సాగర్, నాయకులు వెంకటేష్ గౌడ్, మల్లేష్ ముదిరాజ్ తదితరులు వందలాదిమంది భక్తులు పాల్గొన్నారు.

# మంత్రి సీతక్క పర్యటనను జయప్రదం చేయాలి

### - కొప్పుల శేఖర్ గౌడ్...

మాడ్గుల ఫిబ్రవరి 11 (నిజం చెపుతాం): మాడుగుల మండల పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు తెలంగాణ రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా,పారిశుధ్యం, మహిళా శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధనసరి అనసూయ సీతక్క మంగళవారం అందుగుల గ్రామానికి వస్తున్న సందర్భంగా యువజన కాంగ్రెస్ నాయకులు పెద్దవూర సైదులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశంలో కొప్పుల శేఖర్ గౌడ్ మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఏనుముల రేవంత్ రెడ్డి సారధ్యంలో కల్వకుర్తి నియోజకవర్గం శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భట్టు కిషన్ రెడ్డి ల ప్రత్యేక చొరవతో అందుగుల గ్రామ సమగ్ర అభివృద్ధికి అధిక ప్రాధాన్యతనిస్తూ పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయించారని కొప్పుల శేఖర్ గౌడ్ అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావం తర్వాత గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ పరిపాలనలో కల్వకుర్తి



నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోక ప్రజలు అనేక రకాలుగా ఇబ్బందులు పడ్డారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.నేడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో మా అందుగుల గ్రామ సమగ్ర అభివృద్ధిని కాంక్షిస్తూ నాలుగు కోట్ల నలభై అయిదు లక్షల యాభై వెయ్యిల రూపాయల నిధులు మంజూరు చేయడం హర్షణీయమన్నారు. ఎన్ఆర్ఈజీఎస్, సిడిఎఫ్ నుండి అధిక నిధులు మంజూరు చేయడం హర్షదాయకమని ఆయన పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రాబోయే రోజులల్లో మౌలిక వసతుల కల్పన మరిన్ని నిధులు అందుగుల గ్రామానికి మంజూరు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు.పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కృషి చేసిన మా ప్రియతమ నాయకుడు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి కి, అభిమాన నాయకుడు భట్టు కిషన్ రెడ్డికి మా గ్రామ ప్రజలందరి తరపున వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినట్టు కోప్పుల శేఖర్ గౌడ్ చెప్పారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ కొప్పుల జగన్ గౌడ్,మాజీ సర్పంచులు బుర్రి మైబయ్య, అందుగుల రాజు,యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పందుల వెంకట్ గౌడ్, మాజీ వార్డ్ నెంబర్ రడంపల్లి రమేష్, వూరే కృష్ణయ్య,గ్యార సంజీవ, కొప్పుల శ్రీను గౌడ్, సీత అంజయ్య,బైకని మల్లయ్య, సత్యనారాయణ చారి, కొప్పుల శివ,సీత శ్రీకాంత్, పోతులపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పురోహితులని గౌరవించడం మనందరి బాధ్యత

### - బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి మల్తుంకర్ శివాజి




కేశంపేట ఫిబ్రవరి 11 (నిజం చెపుతాం) మీడియా మిత్రులకు నమస్కారం మల్తూంకర్ శివాజి (బీజేవైఎం) జిల్లా అధికార ప్రతినిధి మీడియా ప్రకటన విడుదల చేస్తూ చిలుకూరు దేవాలయ ప్రధానార్చకుడు రంగరాజన్ పై ఇటీవల జరిగిన దాడి ని తీవ్రంగా ఖండిస్తున్నాను రంగరాజన్ మీద అమానుష దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాను, దేవాలయ పరిరక్షణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన రంగరాజన్ పై జరిగిన దాడి కేవలం ఒక వర్గంపై ఒక వ్యక్తి పై జరిగిన దాడిగా ప్రభుత్వం భావించారాదు సామాజిక విలువలు సనాతన ధర్మంతో ముడిపడిన అర్చక దేవాలయ వ్యవస్థపైన మొత్తంగా హిందూ సమాజంపైన జరిగిన దాడిగా (బీజేవైఎం) భావిస్తున్నాం, సామాజిక సమరసత కోసం కృషి చేస్తున్న రంగరాజన్ పై దాడి ఎంత మాత్రం క్షమించరానిది అన్నారు, తక్షణమే తెలంగాణ ప్రభుత్వం రంగరాజన్ మీద దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నాం.

**– మల్తూంకర్ శివాజి (బీజేవైఎం) రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి.**

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహా కుంభమేళలో...







గండిపేట్, ఫిబ్రవరి 11 (నిజం చెపుతాం): లంగర్ హౌస్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహా కుంభమేళ పుణ్యస్నానం ఆచరించారు. మంగళవారం మధ్యాహ్నం త్రివేణి సంఘంలో ఆర్యవైశ్య సంగం సభ్యులందరూ కలిసి ఉమ్మడిగా పుణ్య స్థానాలు ఆచరించి దీపాలను వదిలారు. ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు విప్పు మత్తూర్, రెడ్డిశెట్టి కృష్ణమూర్తి, కంచర్ల వెంకటేష్ గుప్తా, భీమిశెట్టి, దశరథం, వేముల రాములు, మలిపెద్ది రాములయ్య, సత్యం, కోకోనట్ శంకర్, కార్తీక్, దయానంద్ విశాల్ సింగ్ శ్రీపాల్ ముప్పిడి రాజేష్, ఆకారం నరసింహులు, సదానంద్ ప్రసాద్ తివారి, మల్లికార్జున్ రెడ్డి, కౌకుంట్ల వినయ్, మంచి కంటి నర్సింలు, రవికంటి కిషన్ గుప్తా అమరవాది నరేష్ బచ్చు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శ ఆర్థిక సాయం

### - చింతపల్లి వెంకటయ్య గౌడ్..



మాడ్గుల ఫిబ్రవరి 11 (నిజం చెపుతాం):మాడ్గుల మండలం కలకొండ గ్రామానికి చెందిన పులి లక్ష్మయ్య సోమవారం మృతి చెందాడు.విషయం తెలుసుకున్న గౌడ సంఘం నాయకులు చింతపల్లి వెంకటయ్య గౌడ్ మంగళవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి పులి లక్ష్మయ్య మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వ్యక్తిగతంగా చింతపల్లి వెంకటయ్య గౌడ్ బాధిత కుటుంబానికి 5000/ రూపాయల ఆర్థిక సహాయాన్ని గ్రామస్తులతో కలిసి అందజేసినట్టు ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో బూరెల సుమన్ గౌడ్, చింతపల్లి మల్లేష్ గౌడ్, చింతపల్లి నరసింహ గౌడ్, కావలి యాదయ్య,ఎండి జహంగీర్,నాయిని త్యనారాయణ,తాండ్ర మల్లేష్,బచ్చమోని మల్లేష్ యాదవ్,పులి రాములు,పులి కొండలు,మేకల ఈశ్వర్, ఎస్.కె అమినోద్దిన్,గోరేంట్ల చంద్రయ్య,పులి కృష్ణ,రెడ్డేమోని తానయ్య, గోరేంట్ల పర్వతాలు, బూరెల మల్లయ్య,తాండ్ర చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కూతురు వివాహము తాత్కాలికంగా వాయిదా



మేడ్చల్ జిల్లా ప్రతినిధి /ఉప్పల్ ఫిబ్రవరి 11 (నిజంచెబుతాం)మా వదిన గారైన బండారి పద్మ %ఔ/శీ% బండారి వెంకట్ రెడ్డి సతీమణి అకాల మరణం చెందడంతో ఈ నెల 15 వ తేది శనివారం జరగాల్సిన నా కూతురు వివాహం తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగింది .దయచేసి అందరూ గమనించగలరు.

## మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం, బండారి లక్ష్మారెడ్డి

**- మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ తో ఫోన్ లో మాట్లాడిన ఎమ్మెల్యే**
**- మృతదేహాలను మధ్యప్రదేశ్ నుండి త్వరగా తీసుకురావడానికి చర్యలు తీసుకోవాలని కోరారు**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 11 ( నిజం చెబుతాం )మహాకుంభమేళా నుంచి తిరిగొస్తుండగా ఘోర రోడ్డు ప్రమాదం నాచారంకి చెందిన ఏడుగురు మృతి చెందడం పట్ల ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ఎన్ హెచ్ 30పై మధ్యప్రదేశ్లోని జబల్పూర్ జిల్లా సిహెూరా వద్ద వీరు ప్రయాణిస్తున్న మినీ బస్సును లారీ ఢీకొట్టిన ఘటనలఏడుగురు అక్కడికక్కడే మృతిచెందగా.. మరికొందరికి గాయాలైనట్లు తెలుస్తోంది అని ఆయన అన్నారువీరి మృతి పట్ల తీవ్రదిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పోస్టుమార్టం త్వరగా పూర్తి చేయాలని కోరారు.గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని కోరారు.ఎప్పటికప్పుడు సమాచారం అందజేయాలని స్థానిక కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ ని కోరారు.

## జన్మదినాన్ని పురస్కరించుకొని కేటీఆర్ ఆశీర్వాదం తీసుకున్నా బన్నాల



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 11 (నిజం చెబుతాం)బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ తన జన్మదినాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావును కలిసి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది.అనంతరం కేటీఆర్ బన్నాల ప్రవీణ్ పుట్టినరోజు సందర్భంగా ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ బన్నాల ప్రవీణ్ పై ఉండాలని మంచి రాజకీయ భవిష్యత్తు ఆ భగవంతుడు ప్రసాదించాలని, పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీకి అంకితభావంతో పనిచేసిన ప్రతి ఒక్క కార్యకర్తకి, నాయకునికి మంచి భవిష్యత్తు ఉండే విధంగా తాను అన్ని చర్యలు చేపడతానని కొని ఆడారు .బన్నాల ప్రవీణ్ కేటీఆర్ కు తిరుపతి వెంకటేశ్వర స్వామి మహా ప్రసాదం లడ్డూని ఎన్ జి ఆర్ ఐ అభయాంజనేయ స్వామి చందనం కేటీఆర్ కి పెడుతూ వారికి అభయాంజనేయ స్వామి ప్రసాదాలు అందజేశారు.కార్యక్రమంలో కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్యామ్,సంతోష్ నాయక్, సాయి మొదలగు వారు పాల్గొన్నారు.

## బెస్ట్ ప్రజెంటేషన్ స్పీకర్ గా అవార్డు




సంగా రెడ్డి నారాయణ ఖేడ్ ప్రతి నిది ఫిబ్రవరి 11(నిజం చెపుతాం )గంపా నాగేశ్వర్ రావు గారు స్థాపించిన ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సంస్థ, నేషనల్ వైస్ ప్రెసిడెంట్ సుధీర్ బంధంరావూరి గారి ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ట్రైన్ ద ట్రైనర్ వర్క్ షాప్ 189వ బ్యాచ్ ట్రైనింగ్ హైదరాబాద్ లోని మినర్వా గ్రాండ్ స్టార్ హెూటల్లో ఫిబ్రవరి 8, 9, రెండు రోజుల పాటు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో పబ్లిక్ స్పీకింగ్ స్కిల్స్, లైఫ్ స్కిల్స్, టెక్నికల్ స్కిల్స్, పర్సనాలిటీ డెవలప్మెంట్ స్కిల్స్ నేర్పించారు. కార్యక్రమంలో నారాయణఖేడ్ పట్టణానికి చెందిన మధురా చౌహాన్ ట్రైనింగ్లో పాల్గొన్న 37 మందిలో బెస్ట్ ప్రజెంటేషన్ స్పీకర్ గా సెలెక్ట్ కావడంతో ఇంపాక్ట్ నిర్వాహకుల చేతుల మీదుగా అవార్డు అందుకుంది. ఈ సందర్భంగా మధుర చౌహాన్ మాట్లాడుతూ ఇంపాక్ట్ ద్వారా నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో స్టూడెంట్స్ ను మోటివేషన్ చేస్తానన్నారు.

# ఓ అర్చకుడి కథ ..చిలుకూరు బాలాజీ ఆలయ అర్చకులు రంగరాజన్



హైదరాబాదు శివార్లలోని చిలుకూరు బాలాజీ దేవాలయానికి. అక్కడ కూడా భక్తుల హడావిడి ఎక్కువే. కానీ హుండీ కనపడని ఆలయం అది. వీ.ఐ.పీ. బ్రేకులు, టిక్కెట్ల మీద ప్రత్యేక దర్శనాలు లేని దేవాలయం అది. పెద్దవాళ్లు, చిన్నవాళ్లు, ఉన్నవాళ్లు, లేనివాళ్లు అనే తేడా లేకుండా అందరూ వరుసగా వెళ్లి దైవదర్శనం చేసుకోవడానికి వీలైన గుడి అది. అందుకే నాకు ఆ గుడి అంటే మక్కువ ఎక్కువ. గర్భగుడిలో వున్న బాలాజీకి వీసా దేవుడు అనే పేరుంది. అక్కడికి పోయి పదకొండు ప్రదక్షిణలు తర్వాత దర్శనం చేసుకుని మనసులో కోరుకుంటే అమెరికన్ వీసా దొరుకుతుంది అనే నమ్మకం ఆ గుడి విషయంలో వుంది అని విన్నాను. కోరిక తీరిన వాళ్ళు మళ్ళీ ఆ గుడికి వెళ్లి నూట ఎనిమిది ప్రదక్షిణలు చేసి మొక్కు తీర్చుకుంటారు అంటారు. సువిశాల ప్రాంగణంలో అనేక ఏళ్ళుగా నిద్రాణంగా ఉండిపోయిన ఆ దేవాలయానికి ఇంతగా ప్రాచుర్యం లభించడానికి కారణం సౌందర రాజన్ అనే పెద్దమనిషి. ఉన్నత చదువులు అభ్యసించారు. కామర్స్ లెక్చరర్ నుంచి ఉస్మానియా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ స్థాయికి ఎదిగారు. చిలుకూరు గుడికి అనువంశిక ధర్మకర్త. రిటైర్ అయిన తర్వాత అదే దేవాలయంలో ప్రధాన అర్చక వృత్తి స్వీకరించారు. దేవాలయాలు ప్రభుత్వ అధీనంలో ఉండరాదని దశాబ్దాలుగా సాగిస్తున్న ఉద్యమానికి ఆయన వన్ మ్యాన్ ఆర్మీ ఈ వ్యాసానికి స్ఫూర్తి. తండ్రిలాగే ఆయన కూడా విద్యాధికుడు.తండ్రీ కొడుకులు పెద్ద చదువులు చదివి ఈ వృత్తిని ఎంచుకోవడంలో ఏదైనా కారణం ఉందా?"మా ఇంట్లో ముగ్గురం అబ్బాయిలమే. నేను నడిమివాణ్ణి. నేను చదువుకున్నదంతా క్రైస్తవ మిషనరీ బడుల్లోనే. అక్కడి దేవుని ప్రార్ధనా గీతాలు అలవోకగా పాడేవాణ్ణి. టీచర్లు నా చేత సంస్కృత శ్లోకాలు చెప్పించుకుని ఆనందించేవాళ్లు. నుదిటిమీద పెద్దగా నామాలు పెట్టుకునే బడికి వెళ్లేవాణ్ణి. క్రైస్తవ పాఠశాలలైనాసరే ఈ విషయంలో అక్కడెవరూ నన్ను ఆక్షేపించింది లేదు. ఆ పరమత సహనమే నా వ్యక్తిత్వాన్నితీర్చిదిద్దిందని చెప్పాలి."ఇంజినీరింగ్ పూర్తయ్యాక చెన్నైలో ఒక ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం. అక్కడ పనిచేస్తున్నంతకాలం చిలుకూరు గుడికి దూరమవుతున్నాననే బాధ పీడిస్తూనే ఉండేది. ఆరేళ్లు గడిచాయి. ఇక ఉండబట్టలేక ఉద్యోగం మానేస్తానని చెప్పాను. దాంతో నాకోసం హైదరాబాద్లో ప్రత్యేకంగా ప్రాంతీయ కార్యాలయం ఒకటి తెరిచారు."దక్షిణాది మొత్తానికి నన్ను హెడ్గా నియమించారు. 1999 లోనే సంవత్సరానికి పది లక్షల రూపాయల జీతం! "అప్పుడు ఉమ్మడి రాష్ట్రం. 1987లో నాటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హిందూ దేవాలయాల్లో వంశపారంపర్య అర్చకత్వాన్ని రద్దు చేసింది."నాన్నగారు చట్టరీత్యా పోరాడి సుప్రీంకోర్టు నుంచి కొత్త మార్గదర్శకాలు తెప్పించుకోవడంతో పరిస్థితి కాస్త సద్దుమణిగింది. 1995 తర్వాత ఆలయానికి భక్తుల తాకిడి పెరగడంతో దేవాదాయశాఖ దీన్ని సొంతం చేసుకోవాలనుకుంది."మా గుడిని యాదగిరిగుట్టకి అనుబంధ ఆలయంగా మార్చాలనుకుంది. అప్పుడు నాన్నగారు సుప్రీంకోర్టు మార్గదర్శకాలు చూపించి వాదించారు. అప్పుడు ఓ అధికారి ఇలా అన్నారు.'సౌందర్‌రాజన్‌గారూ, మీ అబ్బాయిలు ముగ్గురూ ఇంజినీర్లు. వాళ్లు ఇక్కడికొచ్చి అర్చకత్వం ఎలాగూ చేయరు. ఇక దేనికండీ మీకీ వారసత్వపు హక్కుల గురించిన ఆరాటం!' అన్నారు. ఆ మాటలు నన్ను ఓ కొరడాలా తాకాయి. ఆ రోజే నిర్ణయించుకున్నా, నాన్న వారసత్వాన్ని నేనే ముందుకు తీసుకెళ్లాలని!"నాకప్పుడు 35 ఏళ్లు. మంచి జీతం, ఇంకా మంచి భవిస్యత్తు వున్న ఉద్యోగం. ప్రేమించి పెళ్ళాడిన భార్య. చీకూ చింతాలేని సంసారం. 'ఇంతమంచి ఉద్యోగం వదులుకుని అర్చకత్వం చేస్తారా!' అని నలుగురూ నవ్వారు. ఎవరేమన్నా, అర్చకుడిగా నా ఆహార్యం మార్చుకుని ఆలయంలోకి అడుగుపెట్టి హారతి పళ్లెం అందుకున్నాను. "రోజూ దేవుడికి సమర్పించిన నైవేద్యం మాత్రమే నా ఆహారం. ఆధునిక వస్త్ర ధారణ వదిలేసి అలా మారిపోయిన నన్ను చూసి మా ఆవిడ మొదట్లో వచ్చే కన్నీళ్లని దాచుకునేందుకు విఫలయత్నం చేసేది."ఆదాయం లేకపోవడంతో అప్పటిదాకా ప్రైవేటు బడుల్లో చదువుతున్న పిల్లల్ని తెచ్చి కేంద్రీయ విద్యాలయంలో చేర్చాను. "అర్చకుడిగా మారిన తొలి రోజుల్లోనే నాన్న తో మాట్లాడి ఆలయంలో హుండీని తీసేయించాను. వీఐపీ దర్శనాలూ, టిక్కెట్టు దర్శనాలు లేకుండా ఆలయానికి వచ్చే భక్తులందరూ సమానమేనని ప్రకటించాను. ఇప్పటికీ అదే తు.చ.తప్పకుండా పాటిస్తున్నాం."ఏ ఆదాయమూ లేదు కాబట్టి దేవాదాయ శాఖకి మా ఆలయం మీద ఆజమాయిషీ చలాయించే అవకాశం లేకుండా పోయింది."1990కి ముందు మా ఆలయానికి వారం మొత్తం మీద వెయ్యిమంది వస్తే గొప్ప! ఇప్పుడు వారాంతాల్లో నలభై వేల మంది దాకా వస్తున్నారు. గుడికి వచ్చేవారికి సనాతనధర్మం గొప్పతనం గురించి చెబుతుంటాం. సనాతన ధర్మమంటే మూఢాచారాలు, స్త్రీలపట్ల వివక్ష, అంటరానితనాన్ని ప్రోత్సహించడం కానేకాదు. అవన్నీ నడమంత్రంగా వచ్చిన ఆచారాలు మాత్రమే."వాటిని పట్టుకుని వేలాడితే హిందూ మతానికే ముప్పు తప్పదు. అసలైన హిందూ ధర్మం మన చుట్టూ ఉన్న ప్రతి జీవినీ ప్రేమించడమే. మన వేద వేదాంగాలసారం అదేనని నేను నమ్ముతా. "ఓ దళిత సంఘం నన్నో సమావేశానికి పిలిచి ప్రసంగించాలని చెప్పింది. దళితులని ఆలయ ప్రవేశం చేయించడం శ్రీవైష్ణవ సంప్రదాయంలో వేలాది సంవత్సరాలుగా ఉందంటూ 'మునివాహన సేవ' గురించి చెప్పాను.(శ్రీరంగం దేవాలయంలో ఓ దళితుడు స్వామి దర్శనం కోసం అల్లాడుతుంటాడు. కానీ అతడికి ప్రవేశం దొరకక పోగా ప్రధాన అర్చకుడు అతడిని గులక రాయితో కొడతాడు. గుడిలోకి వెళ్లి చూస్తే స్వామి విగ్రహం నుదుటి నుంచి రక్తం స్రవిస్తూ వుంటుంది. దానితో పూజారికి జ్ఞానోదయం అవుతుంది. ఆ దళితుడిని తన భుజాల మీదకు ఎత్తుకుని దేవాలయంలోకి తీసుకువెళ్లి స్వామి దర్శనం చేయించి ప్రాయశ్చిత్తం చేసుకుంటాడు. ఇలా భుజాలకు ఎత్తుకుని దళితుల చేత దేవాలయ ప్రవేశం చేయించడాన్ని మునివాహన సేవ అంటారు) "అప్పుడో సభ్యుడు లేచి 'మీరయితే ఓ దళితుణ్ని అలా భుజాలపై మోసుకెళ్తారా!' అని సవాలు విసిరాడు. ఒక్క క్షణం కూడా ఆలోచించలేదు. చేసి తీరతాననే చెప్పాను. చెప్పినట్టే చేశాను. ఓరోజు 'బ్రహ్మమొక్కటే పరబ్రహ్మమొక్కటే..' అని పాడుకుంటూ, మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన ఆదిత్య అనే ఒక హరిజన భక్తుణ్ణి గుడిలోకి మోసుకెళ్లాను."ఈ విషయం మీడియాలో రావడంతో, బౌద్ధ గురువు దలైలామా ప్రశంసాపూర్వక లేఖ రాసారు. అభినందనలు అనంతంగా సాగాయి. ఇవన్నీ ఆ బాలాజీ దయ అని నేను నమ్ముతాను."వీటన్నింటి వెనక నా భార్య సుధ ఇచ్చిన నైతిక మద్దతు అంతాఇంతా కాదు. లక్షల రూపాయల జీతం వదులుకుని, అర్చకత్వం స్వీకరించిన భర్త వెంట నడవాలంటే గొప్ప మానసిక బలం కావాలి. బాగా చదువుకుని పైకి వచ్చిన నా పిల్లల్లో ఒకరిని బాలాజీ సేవకే అప్పగించాలని నేను తీసుకున్న నిర్ణయానికి కూడా అంగీకారం తెలిపింది"ఇదీ ఒక అర్చకుని కథ. ఆచరించాల్సిన అంశాలతో కూడిన జీవనగాథ.



**సేకరణ : ఆనంద అనుదీప్**

# కన్వీనర్ పాశికంటి మల్లేశం దంపతులను సత్కరించిన పద్మశాలి సంఘం నేతలు

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 11 ( సూర్య దిశ )తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం – గ్రేటర్ హైద్రాబాద్ కన్వీనర్ గా నియమితులైన సి. ఎస్. బ్రదర్స్ అధినేత పాశికంటి మల్లేశం దంపతులను మంగళవారం శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంక్షేమ సంఘం చిలుకానగర్, ఉప్పల్ రామంతపూర్ నాచారం సంఘ నేతలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు దేవసాని బాలచందర్ మాట్లాడుతూ మన సంఘ ఐక్యత కోసం గ్రేటర్ హైద్రాబాద్ పరిధిలో ఉన్న పద్మశాలి కుల సంఘాలను సమన్వయం చేసుకుంటూ, కార్యక్రమాలను రూపొందించుకొని తరచుగా కలుసుకుంటూ ఉండాలని, ఏ చిన్న కార్యక్రమమైన సమూహంతో వెళ్లి మన ఐక్యతను, శక్తిని చాటాలని ఉప్పల్ ప్రాంతానికి కన్వీనర్ పదవి ఇచ్చినందుకు తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులైన వల్లకాటి రాజ్ కుమార్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.సన్మాన గ్రహీత పాశికంటి మల్లేశం మాట్లాడుతూ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తూ నా శక్తి మేరకు సంఘ శ్రేయస్సు కోసం పాటుపడతానని కుల బాంధవులకు మనసా వాచా కర్మన త్రికరణశుద్ధిగా నా వంతు సేవ చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ పద్మశాలి సంఘం సలహాదారులు నాగుల సురేష్ , బోడ విద్యాసాగర్ ,పద్మశాలి సంక్షేమ సంఘం చిలుకానగర్ సంఘ అధ్యక్షుడు సకినాల ప్రసాద్ , ప్రధాన కార్యదర్శి బెజగం శ్రీనివాస్ , కోశాధికారి పెండెం నాగార్జున , గౌరవ సలహాదారులు గూడ శ్రీశైలం , సుల్తాన్ జగన్నాధం , భవానంద్ , దుర్గా ప్రసాద్ , పుట్ట బత్తిని నర్సింగ్ రావు ,సకినాల చందు , పాము రాజేష్ కుమార్, రామంతపూర్ పెద్దలు నారాయణదాస, నాచారం సంఘ పెద్దలు సదానంద్ , శేఖర్, బాలరాజు , అఖిల్ ,



హేమెన్దర్ తదితరులు పెద్ద సంఖ్యలో హాజరై ఘనంగా సన్మానించారు.

# లింగంపల్లి ఎల్లమ్మ జాతరలో బందోబస్తును పరిశీలించిన డి.ఎస్.పి నల్లపు లింగయ్య

**- జాతరలో అప్రమత్తంగా ఉండి, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి.**

నారాయణపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 11 ( నిజం న్యూస్)నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోనీ లింగంపల్లి రేణుక ఎల్లమ్మ జాతర మంగళవారం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా డిఎస్పి ఎన్ లింగయ్య మంగళవారం లింగంపల్లి రేణుక ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం జాతర వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, ట్రాఫిక్ అంతరాయం లేకుండా ట్రాఫిక్ పాయింట్స్ ఏర్పాటు చేసి పార్కింగ్ స్థలం లోనే వాహనాలను పార్కింగ్ స్థలంలోనే పార్కింగ్ చేయాలని, అందుకు తగిన బందోబస్తు నిర్వహించాలని రూరల్ పోలీసులకు సూచించారు. భక్తులు దర్శనం చేసుకునే సమయంలో క్యూ లైన్స్ వద్ద బారికెట్స్ ఏర్పాటు చేసి బందోబస్తు నిర్వహించాలని, జాతరలో ఎలాంటి దొంగతనాలు జరగకుండా 6 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని డీఎస్పీ తెలిపారు. మరియు దొంగతనాలు జరగకుండా మఫ్టీలో పోలీసులను నియమించాలని రూరల్ ఎస్ఐ రాముడు కి సూచించారు. మహిళలు అమ్మాయిలను వేధింపులకు గురికాకుండా మఫ్టీ పోలీసులతో నిఘా ఏర్పాటు చేసి ఆకతాయిలు ఎవరైనా వేధింపులకు పాల్పడితే అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన సౌకర్యాలు కల్పించాలని ఆలయ అధికారులకు



సూచించారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్సై రాముడు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చేనేత సదస్సును జయప్రదం చేయండి....

**- చేనేత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి.**

నారాయణపేట జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 11 ( నిజం న్యూస్)సహకార భారతి ఆధ్వర్యం లో నారాయణపేట పట్టణం లో ఈనెల 13 న జరుగు చేనేత కార్మికులు సమావేశాన్ని జయప్రదం చేయాలని అఖిల భారత సహకార భారతీ చేనేత విభాగం కో కన్వీనర్ కే.శ్రీనివాస్ కోరారు.మంగళవారం నారాయణపేట మండలం లో నీ కోటకొండ,పేరపల్ల లో జరిగిన చేనేత కార్మికుల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ చేనేత కార్మికుల సమస్యలను ప్రభుత్వముపరిష్కరించాలని ప్రస్తుతం నడుస్తున్న త్రిఫ్ట్ ఫండ్ స్కీమ్ లో ప్రభుత్వం మూడు సంవత్సరముల నుండి రెండు సంవత్సర ములు,ముగ్గురు సభ్యుల నుండి ఇద్దరిని చేయడం, రూపాయలు 2200 నుండి రూ 1800 లు తగ్గించడం చూస్తుంటే ప్రభుత్వ విధానం విడ్డూరంగా ఉందని అన్నారు. అందుకే సహకార భారతి రాష్ట్ర శాఖ తరుపున త్రిఫ్ట్ ఫండ్ ను గతంలో ఉన్నట్లు మూడు సంవత్సరములు ఉండాలి ముగ్గురు సభ్యులకు ఉండాలి ఒక మొగ్గానికి రూపాయలు 4000 /- లు కార్మికులు కట్టే విధంగా ప్రభు త్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమములో సొసైటీ కార్యదర్శి యంగలి రఘురాములు,కొంగరి రాములు, సాకలి రామకృష్ణ, భోగం భాస్కర్, కెంచె నారాయణ, సాక బాలస్వామి, సాక ప్రవీణ్,సంగరాములు,సంతోష్,రాములు,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

